RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal





సంపుటి : 12 | సంచిక :27 | గుంటూరు | శనివారం, మే 31, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



# జిల్లాల పేర్లు మార్పు?

కడప కో రూల్..
విజయవాడ కో రూలా!








- వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది.
- గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు
- కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు
- కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.



**విజయవాడ**

జిల్లాల పేర్ల వ్యవహారంలో వైసీపీ హయంలో జరిగిన పొరపాట్లే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా జిల్లాల విభజన, వాటి పేర్లను నిర్ణయిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు. వైసీపీ హయాంలో జిల్లాల విభజన, జిల్లాల పేర్ల మార్పులు విషయంలో నాటి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. చారిత్రక నేపథ్యం, పురాతన వారసత్వం, స్థానిక ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాజకీయ కారణాలతో జిల్లాల విభజన ఎడాపెడా చే సేశారు.ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అప్పట్లో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు ప్రారంభించినపుడు ప్రధానంగా లోక్‌సభ నియోజక వర్గాలను ప్రాతిపదికగా చేసుకున్నారు. కడపను వైఎస్సార్ కడపగా మార్చిన ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లాను మాత్రం విస్మరించింది.ఈ క్రమంలో జిల్లాలు, స్థానిక మండలాల్లోని గ్రామాల్లో ప్రజలకు ఉన్న అనుబంధాలను పోగొట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంటు నియోజక వర్గాలు వేర్వేరుగా ఉన్నా ఉమ్మడి జిల్లాలకు మాత్రం ఐదారు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చాయి. జిల్లాల సరిహద్దుల విభజనలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. - మిగతా3లో



## మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి
- పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి
- పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి
- ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది.

## పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం

- సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేం
- సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని..
- సీఐఐ వార్షిక సమ్మేళనంలో సీఎం చంద్రబాబు
- పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయి
- మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం
- "ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి
- అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం




**ఢిల్లీ**

సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. - మిగతా3లో



## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- గిరిజనుల సమస్య తీరిందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎన్నికల హామీ మేరకు లక్ష్మవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారి నిర్మాణం




## భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది
- మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం
- ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది

## వెన్నుపోటు దినంగా జూన్ 4

### పోస్టర్ ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నేతలు



- ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు
- అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదు
- సపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు
- చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు
- నియోజకవర్గాల్లో ప్రజలతో కలిసి అధికారులకు వినతిపత్రాల సమర్పణ
- ఈ నిరసనలతో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తాం: సజ్జల

**తాడేపల్లి**

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. - మిగతా3లో

## బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!



- సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయి
- బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది
- భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లే
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు



- పభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ
- ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలి

## సంపాదకీయం

# జి.ఓ నెం. 3ను పునరుద్ధరించాలి

ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసీ అస్తిత్వాన్ని, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వలసవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఆదివాసీ హక్కులు, చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉ న్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జీ.ఓ నెం. 3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు, అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దినదిన గండంగా తమ మనుగడ కోసం, అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసులకే ఉ ద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు.

1986 సంవత్సరంలో జీ.ఒ నెం. 275ను జారీ చేశారు. ఆదివాసీ, అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశాన్ని కల్పిస్తూ మరో 18 జిఒలను కూడా జారీ చేశారు. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఏజెన్సీ టీచర్లు, విఆర్ఒ, విఆర్ఎ, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు, వంట మనిషి, కమాటీ, వాచ్‌మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జీ.ఒ నెం. 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జిఒను పునరుద్ధరించాలని ఆదివాసీ సమాజం ఉవ్వెత్తున ఉద్యమాలు ఉధృతం చేశారు.

ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ గిరిధర్ 275 జిఒ స్థానంలో మరో జిఒను రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జిఒ స్థానంలోనే జీ.ఒ నెం. 3ను 10- జనవరి- 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ముఖ్యఉద్దేశం. కానీ ఆచరణలో వలసవాదులైన లంబాడీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగులు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివాసులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివసించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యోగాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తున్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్‌లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001న జీ.ఒ నెం. 3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీం కోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యథావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకుపైగా ఆదివాసులు ఉపాధ్యాయులుగా నియామకాలు పొందారు. అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తులతో జీ.ఒ నెం. 3 ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్టు 22 ఏప్రిల్ 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అనుకూలంగా ఉపాధి అవకాశాలు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసీ ప్రజలు ఆగ్రహంతో అనేక ఉ ద్యమాలు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసీ ఐక్య సంఘాల జెఏసి, ఆదివాసీ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బంద్‌లు, రాస్తా రోకోలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోలతో ఉద్యమ ఆగ్రహ జ్వాలలు అలుముకున్నాయి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు సుప్రీం కోర్టు మార్గదర్శకాలను పాటిస్తూనే రద్దు అయిన జీఓ నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డగా గౌరవ తీసుకొని తమ ఆదివాసీ బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం, ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జీ.ఒ నెం. 3కు పునర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసీ సమాజం కోరుకుంటుంది.

# పంటల బీమాతో రైతుకు ధీమా

సాగుకు సకల కోటి కష్టాలు అన్నట్లు పొలం దున్ని విత్తనం విత్తినప్పటి నుండి కోత కోసి అమ్మేవరకు అన్నదాత అనునిత్యం ఏదో ఒక సమస్యను ఎదుర్కొవాల్సి వస్తున్నది. అందులో ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అనేక సార్లు పంటలు నష్టానికి గురై రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ప్రతి సంవత్సరం పునరావృతం అవ్వడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

మన రాష్ట్రంలో గత కొన్ని నెలల వ్యవధిలోనే అకాల వర్షాల కారణంగా లక్షల ఎకరాలలో వరి, మామిడి వంటి చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టానికి కారణమయ్యాయి. భారతదేశంలో 61% రైతాంగం నికర సాగు విస్తీర్ణంలో సుమారుగా 55% వర్షాధార పంటలు పండిస్తున్నారు. అందువల్ల వర్షాధార వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రతకు కీలకమైనది. ప్రస్తుతం ఇది మొత్తం ఆహార ధాన్యాల ఉ త్పత్తిలో దాదాపు 40% వాటా కలిగి ఉంది. వర్షాధార పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల నుండి రైతులను రక్షించడం, తదుపరి సీజన్‌కు వారి రుణ అర్హతను నిర్ధారించడం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థలో ప్రమాదం, దుర్బలత్వ సమస్యలను ఎదుర్కోవడానికి బహుళ విధానాలను అవలంబించాలి. అందులో పంట బీమా ప్రధానమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ బీమాకు తక్కువ డిమాండ్ ఉన్న అంశం. ఎందుకంటే ప్రీమియంలు ప్రతి సంవత్సరం వసూలు చేయబడతాయి. కానీ నష్టపరిహారాలు చాలా అరుదుగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మాత్రమే చెల్లించబడతాయి అన్నది సాధారణ రైతు భావన. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు కొన్ని దశాబ్దాలకు పూర్వం నుంచి బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో ద్రాక్ష రైతులకు వడగళ్ల బీమా రూపంలో మొదటి పంట బీమా కార్యక్రమం 1820లో ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలలో ప్రారంభించబడ్డాయి. 1883లో అమెరికాలో పొగాకు పంట కోసం ప్రారంభమైంది. అదే విధంగా, అమెరికాలో మొట్టమొదటి బహుళ -ప్రమాద పంట బీమా (ఎంపిసిఐ) 1939లో ఫెడరల్ క్రాప్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రారంభమైంది. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పంటల పాక్షిక లేదా పూర్తి వైఫల్యానికి దారితీసే వ్యాధులు వంటి వివిధ ప్రమాదాల నుండి వ్యవసాయ సమాజాన్ని బీమా చేయడానికి భారత ప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా అనేక పంట బీమా పథకాలను ప్రవేశపెట్టింది. అందులో 1985లో ప్రారంభించబడిన సమగ్ర పంట బీమా పథకం (సిసిఐఎస్), దేశవ్యాప్తంగా మొట్టమొదటి పథకం. 1999లో సిసిఐఎస్ స్థానంలో జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఏఐఎస్) ప్రవేశపెట్టారు.

అదే విధంగా, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి రైతులకు కలిగే నష్టాలను తగ్గించడం కోసం 2007 నుండి వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని (డబ్ల్యుబిసిఐఎస్) ప్రారంభించారు. ఆ తర్వాత సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎంఎన్ఏఐఎస్) తీసుకొచ్చారు. 2013-14లో ఎంఎన్ఏఐఎస్, డబ్ల్యుబిసిఐఎస్‌లను విలీనంచేసి జాతీయ పంట బీమా కార్యక్రమాన్ని (ఎన్‌సిఐపి), ఎన్ఏఐఎస్ స్థానంలో ప్రవేశపెట్టి 2015-16 వరకు కొనసాగించారు. 2016లో, ఎన్ఏఐఎస్, ఎన్‌సిఐపి స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్నది. భారతదేశ జాతీయ పంటల బీమా పథకం అయిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, రైతుల దరఖాస్తుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన %రి% పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత బీమా పథకం (ఆర్‌డబ్ల్యుబిసిఐఎస్) 2016 -17 నుండి 2023 -24 వరకు కలిపి దేశం మొత్తం రైతు దరఖాస్తులు 63.19 కోట్లు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 42.21 కోట్ల హెక్టార్లలో బీమా మొత్తం రూ. 17,29,395 కోట్లు. రాష్ట్రంలో 2022- 23లో మొత్తం రైతు దరఖాస్తులు 36.36 లక్షలు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 37.83 లక్షల హెక్టార్లు, చెల్లించిన బీమా మొత్తం రూ. 25,529.70 కోట్లు. వ్యవసాయ పంటల బీమా పథకాల పనితీరు మీద భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక- 2017 ప్రకారం మన దేశంలో అమలవుతున్న పంట బీమా పథకాల అమలులో అనేక సమస్యలను ఎదురవుతున్నాయి. అందులో ప్రధానంగా పంటల దిగుబడిపై పంట కోత డేటా, పంట బీమా పథకాల మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని నోటిఫైడ్ పంటలకు పంట దిగుబడిని అంచనా వేయడానికి అవసరమైన సంఖ్యలో పంట కోత ప్రయోగాలను (సిసిఇ) ప్లాన్ చేసి నిర్వహించాలి. అయితే అవసరమైన దానికంటే తక్కువ పంట కోత ప్రయోగాలను (సిసిఇ) నిర్వహించబడుతున్నాయి. అదే విధంగా, ఒకే భూమిపై బహుళ రుణాలు పొందడం, రైతులు పంటల బీమా ప్రీమియం అధికంగా వున్నాయని భావిస్తున్నారు. క్లెయిమ్ పరిష్కారంలో జాప్యం వంటి అనేక సవాళ్లుగా కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, పథకం బీమా చేయబడిన ప్రాంతం విత్తిన విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంటుంది. వివిధ పంటల ఉత్పత్తి, పంట నష్టం, వాతావరణ సమాచారం, పంట ప్రమాద దుర్బలత్వ సూచిక, వాతావరణ ఆధారిత పంట బీమా నమూనాలను అనుసంధానించడం వల్ల అర్హులైన వారందరికీ సరైన సమయంలో పంట బీమాను అందించవచ్చు. అందుకుగాను ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనం, రిమోట్ సెన్సింగ్ వంటి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సకాలంలో, పారదర్శకంగా నష్టం అంచనా వేయడంతోపాటు ఆమోదయోగ్యమైన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కారం కోసం వైఇఎస్‌టిఇసిహెచ్ (టెక్నాలజీ ఆధారిత దిగుబడి అంచనా వ్యవస్థ) 2023 నుండి ప్రవేశపెట్టబడింది. జాతీయ పంట బీమా పోర్టల్, బీమా కంపెనీలు పంట దిగుబడి డేటా/ పంట కోత ప్రయోగాలు, రాష్ట్ర భూమి రికార్డులను లాంటి మొదలగు సమాచారాన్ని ఇవ్వడానికి సిసిఇ -అగ్రియాప్ రూపొందించింది. అదే విధంగా, కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించడం కోసం వాతావరణ సమాచారం, నెట్‌వర్క్ డేటా సిస్టమ్స్ (డబ్ల్యుఐఎన్‌డిఎస్) బ్లాక్ స్థాయిలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఎడబ్ల్యుఎస్), పంచాయితీ స్థాయిలో ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు (ఎఆర్‌జిఎస్) ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ప్రస్తుతం ఉపయోగించే రిమోట్ సెన్సింగ్, డ్రోన్లు, స్మార్ట్ ఫోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాలు బీమా చేయబడిన ప్రాంతం, నష్టాల స్థాయి అంచనాలను నిర్ధారిస్తున్నప్పటికీ అది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఈ తరుణంలో దేశవ్యాప్తంగా ప్రాంతాలవారీగా సంబంధిత ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలను అంచనా వేయడానికి నూతన సాంకేతిక విధానాలు ఉపయోగించి పంట నష్టాలను ప్రభుత్వాలు, స్వతంత్ర ఏజెన్సీల ద్వారా కచ్చితంగా అంచనా వేయాలి. అదే విధంగా బీమా చేయబడిన రైతులు, పంట నష్టాల వివరాలను సమగ్ర సమాచారాన్ని నిర్వహించాలి. అంతేకాకుండా బీమా పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకం కిందకు పెద్ద సంఖ్యలో రైతులను తీసుకురావాలి. అందుకు ప్రభుత్వాలు తక్కువ ప్రీమియర్లతో పంటల బీమా పథకాలను రైతుల ముందుకు తెచ్చి పంట బీమాలకు సంబంధించిన వివరాలను విస్తృత స్థాయి అవగాహన కల్పించడం వల్ల రైతు సోదరులు పంట నష్టాల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను పంటల బీమా రూపంలో పొంది ధీమాగా ఉండగలరు

# పొగాకు దురలవాట్లతో పొగసూరుతున్న బతుకులు

## (31 మే "ప్రపంచ పొగాకు రహిత దినం" లేదా "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం" సందర్భంగా)

సిగరెట్లు, బీడీలు, పైపులు, గుట్కాలు, నసిం పొడులు, జర్దా, ఖైనీ, స్మోకలెస్ టొబాకో లాంటి పలు రకాలైన పొగాకు ఉత్పత్తులు వల ఆకర్షణీయ రూపాల్లో మన్నిక వశపరుచుకునే విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటికి తోడుగా పొగరాయుళ్లతో తిరిగే స్నేహితులు, బంధువులు కూడా సెకండ్ హేండ్ స్మోకర్లుగా తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. అవగాహనలేమి లేదా తెలిసి కూడా పొగాకు ఉత్పత్తుల వాడకంతో నిండు ప్రాణాలు ప్రమాదంలో పడడం, చివరికి వైద్య ఖర్చులకు కుటుంబాలు బజారున పడడం, ప్రాణాలు కూడా పోవడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా పొగాకు దురలవాటుతో సాలీనా 8.7 మిలియన్ల ప్రాణాలు పోతున్నాయని, అనేక మిలియన్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని గణాంక వివరాలు స్పష్టం చేస్తున్నాయి. పొగాకు రహిత సమాజ స్థాపన జరగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేయడం గమనార్హం ఉన్నది.

పొగాకు పరిశ్రమల అనైతిక ప్రచార విష వలయంలో పడొద్దు:

1988లో ఐరాస - డబ్ల్యూహెచ్ఓ చొరవతో పొగాకు దురలవాటు దుష్ప్రభావాలను సామాన్య ప్రజలకు అవగాహన పర్చడంలో పాటు ఆ ఉత్పత్తుల మాయ వలలో పడకుండా హెచ్చరించడానికి ప్రతి ఏట 31 మే రోజున "ప్రపంచ పొగాకు రహిత దినం (వరల్డ్ నో టొబాకో డే)" లేదా "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం( ప్రపంచ ఆంటీ-టొబాకో డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్ (పొగాకు కంపెనీల విజ్ఞప్తుల గుట్టు విప్పడం)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పొగాకు ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలు వాడే ప్రమాదకర సువాసనలు వెదజల్లే పదార్థాలను వాడడం, మార్కెటింగ్ విధానాల్లో అనైతిక పద్ధతులు వాడడం, ఆకర్షణీయ ప్యాకేజీలను వాడడం, ప్రముఖులతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, ప్రమాదకర ఇతర పదార్థాలను వాడడం లాంటి పోకడలను వ్యతిరేకించడం జరుగుతున్నది. పొగాకు పరిశ్రమలు గుప్పించే ప్రకటనల విషవలయంలో చిక్కి 37 మిలియన్ల 13 – 15 ఏండ్ల పిల్లలు కూడా సతమతం అవుతున్నారు. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల పరిశ్రమలు దాదాపు 16,000 రకాల సువాసన కలిగిన రసాయన పదార్థాలను కలుపుతున్నట్లు తెలుస్తున్నది.

భారతంలో పొగాకు ఉత్పత్తుల వాడకం – దుష్ప్రభావాలు:

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.3 బిలియన్ల ప్రజలు పొగాకు ఉత్పత్తుల దురలవాటుకు లోనైనారని, భారత్‌లో 15 ఏండ్ల పైబడిన 253 మిలియన్ల ప్రజలు (పురుషులు, మహిళలు) దురలవాటు గుప్పిట్లో చిక్కిపోయారని తెలుస్తున్నది. ప్రపంచ దేశాల్లో పొగాకు ఉత్పత్తుల వాడకంలో రెండవ స్థానంలో నిలుస్తున్న భారత్‌లో సెకండ్ హేండ్ స్మోకింగ్ కూడా అధికంగా ఉందని హెచ్చరిస్తున్నారు. పొగాకు దురలవాటు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే 80 శాతం వరకు ఉండని గమనించాలి. భారత్‌లో అత్యంత ప్రమాదకర ప్రజారోగ్య సమస్యల్లో పొగాకు దురలవాటు 5వ స్థానాన్ని ఆక్రమించింది. పొగాకు దురలవాటుతో 18 శాతం హృద్రోగ మరణాలు, 14 శాతం స్ట్రోక్‌లతో మరణాలు, 60 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలు నమోదు అవుతున్నాయి. పొగాకు వాడినపుడు విడుదల చేయబడే పొగలో వేల కొద్ది రసాయనాలు, 70 వరకు ప్రమాదకర రసాయనాలు విడుదల అవుతున్నాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటు దీర్ఘకాలం కొనసాగితే ఊపిరితిత్తులు, నోరు, గొంతు, కాలేయం, మూత్ర పిండాలు, క్లోమం, గర్భాశయం, పెద్ద ప్రేగు క్యాన్సర్లకు దారి తీయడంతో పాటు ప్రాణాలను సహితం కోల్పోవడం జరుగుతోంది. పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఊపిరితిత్తులు, గుండె, మధుమేహం, టిబీ, కంటి జబ్బులు, స్ట్రోక్ లాంటి ప్రమాదకర వ్యాధులు కలుగుతాయని తెలుసుకోవాలి. గర్భవతులు పొగాకు వాడితే పిల్లల్లో తక్కువ బరువు, ముందస్తు ప్రసవాలు, శిశు అభివృద్ధి మందగించడం కూడా జరుగుతాయి. పొగాకులో ఉన్న నికోటిన్ ప్రభావంతో ప్రాణాంతక పరిస్థితులు వస్తాయి.

పొగాకు ఉత్పత్తుల దురలవాటును తగ్గించడానికి తగు నియమనిబంధనలు, ప్రమాదరక సువాసనలు ఇచ్చే పదార్థాల వినియోగాన్ని నిషేధించడం, నికోటిన్ ఉత్పత్తులను వాడకపోవడం లాంటి చర్యలను తీసుకోవాలని ప్రపంచ దేశాలకు డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. పొగాకు ఉ త్పత్తుల అనైతిక మార్కెటింగ్ సరళిని అడ్డుకోవడం, పన్నులను పెంచడం, పొగ రహిత వాతావరణాన్ని నెలకొల్పడం నిరంతరం జరగాలి. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పౌర సమాజం సమైక్యంగా కలిసి పోరాడితే పొగాకు రహిత సమాజ స్థాపన సుసాధ్యమని తెలుసుకోవాలి. ఆరోగ్యంగా జీవించడం ఓ మానవ హక్కు అని తెలుసుకొని, పొగాకు దురలవాట్లకు దూరం, సంపూర్ణ ఆరోగ్యకర సమాజానికి దగ్గరగా జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, పొగాకు రహిత సమాజాన్ని స్థాపించుకుందాం.

# స్వాతంత్ర్యోద్యమంలో జైలుకు వెళ్లిన తొలి తెలుగు మహిళ దువ్వూరి సుబ్బమ్మ

## మే 31...దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి

శ్వేత జాతీయుల పాలనలో వారి అరాచకాలకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ ఇచ్చిన సందేశా లకు ప్రభావితమై ఎందరో వ్యక్తిగత ఇబ్బందులను అధిగమించి, బ్రిటిష్ పాలకులకు దేశం నుంచి వెళ్ల గొట్టాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అలాంటి వారిలో, దువ్వూరి సుబ్బమ్మ గాంధీజీ ప్రశంసలు పొందిన వనిత. బ్రిటీష్ వారి బానిస సంకెళ్లను తెంచి భరతమాత దాస్య విముక్తి కోసం జరిగిన స్వతంత్ర పోరాటంలో ఎందరో మహిళలు స్ఫూర్తి దాయకంగా స్వాతంత్ర్య మంలో పాల్గొన్నారు. ఆ చారిత్రక ఉద్యమంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా త్యాగాలకు సిద్ధ పడ్డారు. మహిళలు గడప దాటని కట్టుబాట్ల కాలంలో, భరతమాత దాస్య సంకెళ్లను తెంచేందుకు స్వతంత్ర పోరాటం చేస్తూ ఉద్యమా నికి ఎందరో మహిళలు ఊపిరిగా నిలిచారు. అలనాటి మహిళలలో ప్రథమ వరుసలో నిలిచే మహిళల్లో తొలి మహిళాగా జైలుకు వెళ్లిన ధీశాలి దువ్వూరి సుబ్బమ్మ.

దేశ బాంధవి, సమాజ సేవకురాలు దువ్వూరి సుబ్బమ్మ 1880 - 31 మే, 1964) స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన తొట్ట తొలి తెలుగు మహిళ. స్త్రీ జనోద్ధరణకు కృషి చేస్తూనే సహాయ నిరాకర ణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు. రాజ మండ్రిలో స్త్రీలకు విద్య నేర్పించడం కోసం పాఠశాల, వసతిని ఏర్పాటు చేసారు. కాకినాడలో(1923) జరిగిన కాంగ్రెస్ సభలో సుబ్బమ్మ చేసిన సేవలకుగాను 'దేశ బాంధవి' అనే బిరుదు పొందారు.




సుబ్బమ్మ తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో 1880 సంవత్సరం నవంబరు నెలలో మధ్యతరగతి వైదిక బ్రాహ్మణ కుటుంబంలో మల్లాది సుబ్బావధాని దంపతులకు జన్మించారు. దువ్వూరి వెంకయ్యతో బాల్య వివాహం జరగడం, భర్తను చిన్నతనంలోనే కోల్పోయి బాల్య వితంతువు కాగా, ఆ రోజుల ఆచారమును బట్టి ఆమెకు కేశములు తీసివేసినా, తలకు ముసుగు వేసినా, సంప్రదాయ కట్టుబాట్లను కాదని, వేషంకు సిగ్గు పడక, ఆధ్యాత్మిక చింతగల వారైనా, స్వాతంత్ర్య పోరాటం లోనికి పరుగులు తీసిన ధీశాలి. ఆమె ఎన్నో లాఠీ దెబ్బలు కోర్చింది. జైలుకు పలుమార్లు వెళ్ళింది.

సుబ్బమ్మ స్వాతంత్ర్యోద్యమంలో కాకినాడలో జరిగిన రాజకీయ సమావేశంలో పాల్గొని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఆంగ్లేయుల నుంచి బలపరు స్తూ అనర్గళంగా ప్రసంగాలు చేశారు. 1922 లో సహాయ నిరాకరణోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఒక సన్నివేశంలో ఈమెను ఆంగ్లేయులు నిర్బంధించి, క్షమాపణ చెబితే విడిచి పెడతామ నప్పుడు "నా కాలి గోరు కూడా అలా చేయదు" అని నిప్పుకోసంగా చెప్పిన ధైర్యవంతురాలు.

సుబ్బమ్మ మహాత్మా గాంధీ ఆదేశాలపై ఖద్దరు ధరించారు. విరాళాలు సేకరించి స్త్రీలకు విద్య, నేర్పి, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రాజమండ్రిలో సనాతన స్త్రీవిద్యాలయం అనే బాలికల పాఠశాలను స్థాపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఈమె అందరికి మిఠాయిలు పంచారు. ఈమె 16 సంవత్సరాల పాటు ఏ.ఐ.సి.సి. సభ్యురాలిగా ఉన్నారు. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెస్ సభలో ఈమెకు 'దేశ బాంధవి' అనే గౌరవం ఇచ్చారు. జవహర్ లాల్ నెహ్రూ మరణా నంతరం, 1964 మే 31న ఆమె పరమపదించారు.

# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ

## మే 31... ఆంధ్రా జేమ్స్ బాండ్ జయంతి

తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మాములు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు.

కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతులకు పెద్ద కొడుకుగా జన్మించాడు.1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణను ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు.అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జాము 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరణ చుకున్న సందర్భాలు ఉన్నాయి.1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికి ఇలాంటి రికార్డు లేదు.

## కెవికె ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

### ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి రత్నకుమార్



రాయపర్తి మే 30 (వుదయం ప్రతినిధి):మండలం సన్నూరు , కొండాపురం గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పి. రత్నకుమార్ హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ నూనె గింజలు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగపాణి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగింది.స్వల్పకాలిక విత్తనాలను వాడడం ద్వారా పంట దిగుబడి సమయం తగ్గించుకోవచ్చని జీలుగా, పిల్లి పెసర వంటి వాటిని పెంచడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు సూచించడం జరిగింది.డాక్టర్ జి గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పెంపకం కు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద కిసాన్ యోజన పథకాన్ని వినియోగించుకొని రైతులు చేపల పెంపకం చేపల విలువ ఆధారిత ఉత్పత్తుల అవుట్లెట్స్ సబ్సిడీ రూపంలో పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి వీరభద్రం, పశువైద్యాధికారి డాక్టర్ సుధారాణి , వ్యవసాయ విస్తరణ అధికారి సాయి, రైతులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మండలంలో పర్యటించిన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా.



సత్తుపల్లి మే 30 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు సిద్దారం గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా మోరంపూడి ప్రసాద్ కుమారుడు అనిల్ ఆరోగ్య రీత్యా వారి ఇంటికి వెళ్లి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సిద్దారం గ్రామం లో ఇటీవల మృతి చెందిన బాల రాయయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని మువ్వా విజయ్ బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మట్టా ప్రసాద్, నాని, మోరంపూడి ప్రభాకర్, వెంపటి సతీష్, సత్యనారాయణ, బాల భాస్కర్ రావు, సుధాకర్, నాగరాజు, గుత్తు వసంతరావు, పిన్నం సోమశేఖర్, కేశవరెడ్డి, జి కే, కంచర్ల రమేష్, బయగాని సతీష్, కాంతారావు, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మువ్వా, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు

## పిడమర్తి రవికి చైర్మన్ పదవి ఇవ్వాలి

### మాదిగ ఎమ్మెల్యేలకు మరో మంత్రి పదవి ఇవ్వాలి
### మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు వంగూరి జయశంకర్



నాగర్ కర్నూల్ మే 30(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారిలో అనేకులు ఎలాంటి పదవులు లేకున్నా పార్టీ కోసం కట్టుబడి ఉన్నారని అలాంటి వారికి పదవులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు వంగూరు జయశంకర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితుల్లో మాదిగలు 70% ఉన్నారని ఈ వర్గానికి మరో మంత్రి పదవి కేటాయించి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ నేత బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ సాధించడంలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవికి ఏదో ఒక చైర్మన్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు ఇప్పటికే ఒకే ఇంట్లో మూడు పదవులు అనుభవిస్తున్న కాకా కుటుంబ సభ్యులు మంత్రి పదవి ఆశించడం సరికాదన్నారు ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి రుణపడి ఉంటుందని అలాగే డాక్టర్ పిడమర్తి రవి కి చైర్మన్ పదవి ఇవ్వాలని అందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు పిడమర్తి రవి నాయకత్వంలో యావత్ మాదిగ జాతి కాంగ్రెస్ వైపు నడుస్తుందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో భోజన రిపబ్లిక్ సోషల్ లిస్ట్ పార్టీ నరికే నరేందర్ మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మంతటి హుస్సేన్ జిలకర బాలస్వామి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మే 30 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి , హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, వారు సీఎం ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ



బెల్లంపల్లి, మే30 (వుదయం ప్రతినిధి) తాండూరు మండల కేంద్రంలోని ఎంఆర్పీ కార్యాలయంలో శుక్రవారం బారెపల్లి, కేజీబివి పాఠశాలకు ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను ఎం ఈ ఓ మల్లేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మే30 నుండి మండలంలో అన్ని ప్రభుత్వ, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిందన్నారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇప్పటికీ మండలంలో 90శాతం పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు. మిగతావి కూడా త్వరలో రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మసాడి శ్రీ రాములు, సిఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.

## లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి,

-రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్,
-లాభదాయక పంటల సాగుకు కలెక్టర్ సూచనలు,
-పత్తి పంట దిగుబడి పై కలెక్టర్ ఆరా,
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ మే 30(వుదయం ప్రతినిధి) ముందస్తు నైరుతి రుతుపవనాల వచ్చినందున వ్యవసాయ పనులను ప్రారంభించిన రైతులు, పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం నాగర్ కర్నూల్, వ్యవసాయ క్లస్టర్ పరిధిలో దేశీ ఇటిక్యాల గ్రామంలో రైతు రమేష్ రెడ్డి తన 5 ఎకరాల పొలంలో కొనసాగుతున్న పత్తి విత్తనాలు నాటుతున్న వ్యవసాయ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల నుండి పంట దిగుబడి, సాగుకు వినియోగిస్తున్న పత్తి విత్తనాల రకము, విత్తనాలు, మందుల కొనుగోలు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి పండిస్తున్న పంట దిగుబడి లాభదాయకంగా సాగాలంటే వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైన సలహాలు, సూచనలను తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, రైతులకు తమ పంటలను లాభదాయకంగా ఎలా సాగు చేయాలనే వ్యవసాయ మెలకువలను పాటించడంతోపాటు అధికంగా క్రిమిసంహారక మందులు వాడకూడదని వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ లాభదాయకంగా పంట దిగుబడిని సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. పత్తి పంటతోపాటు లాభదాయక పంటలు, ఆయిల్ ఫామ్ పంట సాగు తో పాటు హార్టికల్చర్ పంటలను కూడా సాగు చేయాలని, ఆయిల్ ఫామ్, పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని కొనుగోలు కూడా రైతు పొలం దగ్గరికి వచ్చి చేస్తుందని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతు రమేష్ రెడ్డి గత సంవత్సరం పండించిన పత్తి పంట దిగుబడిని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, వ్యవసాయ పనులకు అయిన ఖర్చులకు మినహాయిస్తే 50% లాభం వచ్చిందని జిల్లా కలెక్టర్ వివరించారు బిటి రకాలను వినియోగిస్తున్నట్లు రైతు వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఏడి పూర్ణచంద్రారెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజు, రైతులు కృష్ణారెడ్డి బాల్రెడ్డి నిరంజన్ తదితరులు ఉన్నారు.

## పాత్రికేయులు కనీస ధర్మం పాటించడం లేదని విమర్శలు పెరిగాయి,

### జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించకపోతే ప్రజల్లో గౌరవం తగ్గుతుంది,
### కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా
### చట్టాలను నోటిఫైడ్ చేయడంలో కాలయాపన,
### పాత్రికేయుల రెండో రోజు శిక్షణ తరగతుల్లో,
### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,




నాగర్ కర్నూల్ మే 30(వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీ శాఖ వనమాలిక ఆవరణంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పాత్రికేయులకు వివిధ అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... "నైతిక నియమాలు, మీడియా-చట్టాలు " అనే అంశంపై మాట్లాడుతూ... మీడియా అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ శిక్షణలో పాత్రికేయులు దాదాపుగా నూటికి 90 శాతం మంది ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారు ఉండడం సంతోషకరమన్నారు. త్వరలోనే పాత్రికేయులకు హైదరాబాద్ పట్టణంలో మీడియా అకాడమీ ద్వారా కంప్యూటర్ శిక్షణ వారం రోజులపాటు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని అది కంప్యూటర్ పై అవగాహన లేని వారందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్రికలు మొన్నటి వరకు స్వాతంత్రం కోసం పనిచేశాయని నేడు స్వతంత్ర దేశంలో పత్రికలు పెట్టుబడిదారీ విధానం అమలుపరుస్తూన్నాయని, జర్నలిస్టుల సంక్షేమం కోసం 1952లో మీడియా చట్టం వచ్చిందని వర్కింగ్ జర్నలిస్టులో హక్కుల కోసం ఫ్రెండ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1995లో తీసుకొచ్చిందని, ఐదు రకాల వేతన చట్టాలు వచ్చిన అమలు విషయంలో జాప్యాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఫారసు చేసిన అంశాలను క్రోడీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయాలని ప్రెస్ కౌన్సిల్ సిఫారసు చేసిన కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కార్మిక చట్టాలకు కాలం చెల్లిందని, కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేస్తే అందులో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ కూడా ఉందని గుర్తు చేశారు. ఇలా కాలయాపన చేయడం అన్ని కార్మిక చట్టాలకు చాలా ప్రమాదమన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించకపోతే.. జర్నలిస్టులు నైతిక ప్రమాణం పాటించడం లేదని విమర్శలు ఈమధ్య బాగా పెరిగాయని, అందుకు కారణం మనమేనని మన నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను పరిచరించినప్పుడు ప్రజల్లో మనపై గౌరవం పెరుగుతుందన్నారు. కావున ప్రతి రిపోర్టరు వార్తల విశ్వసనీయతపై దృష్టి కేంద్రీకరించాలని, కనీస ధర్మం తప్పక పాటించినప్పుడే మరింత గౌరవం పెరుగుతుందన్నారు. నేటి తరం లో ఉన్న పాత్రికేయులు, రాజకీయ నాయకులు, పోలీసుల నుండి విలేకరులపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతుందని ఇది చాలా మంచి పద్ధతి కాదన్నారు. అందుకు కారణాలు ఏమైనా ఉన్నప్పటికీ అలాంటి వాతావరణం ఉండకూడదని, పాత్రికేయులపై ఎక్కడ చిన్న దాడి జరిగిన సమీపంగా హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకో గలమని వివరించారు. ఏ పత్రికల అయినా యజమాని ఉద్యోగి సంబంధాలు ఉంటాయో అతడే జర్నలిస్టుని అతడు పార్ట్ టైం ఫుల్ టైం అని అంశం కారణం కాదన్నారు. ఈ సమావేశంలో అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తోట భావనారాయణ, జిల్లా పాత్రికేయులు సుమారు 80 మంది పాల్గొన్నారు.

## మృతదేహంపై పూలమాల వేసిన పర్సన్ ఇంచార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్.



ఖానాపురం మే 30 (వుదయం ప్రతినిధి) మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంతల వెంకటయ్య(65) గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు, ముచ్చ యాదగిరిరావు, నాయకులు పీన్నపరెడ్డి తిరుపతిరెడ్డి, ముద్దుంగుల సంపత్, జనక వెంకటయ్య, ఉడుగుల రాజు, రాము, శ్రీను, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మృతి



నారాయణపేట టౌన్ మే30(వుదయం ప్రతినిధి) శివాజీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు మాంద్రే నర్సింహులు 89 సంవత్సరాలు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. శుక్రవారం ఆయన అంత్య క్రియలు నారాయణ పేటలో నిర్వహించారు. ఆయన మృతి పట్ల పలువురు వ్యాపార సంస్థలు రాజకీయ ప్రముఖులు ఆయన విద్యాబోధన నేర్పిన విద్యార్థులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం లో శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## గర్భవతులలో రక్తహీనతను అరికట్టాలి

### ప్రతి గర్భవతికి ప్రసవ ప్రణాళికను సిద్ధం చేయాలి
### జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి



నాగర్ కర్నూల్ మే 30(వుదయం ప్రతినిధి) ప్రతి గర్భవతికి కచ్చితంగా వైద్యాధికారి సూచన మేరకు 12 వారాల తర్వాత ప్రసవ ప్రణాళికను తయారుచేసి అమలుపరచాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె .వి స్వరాజ్యలక్ష్మి ఆశ నోడల్ పర్సన్స్ కు సూచించారు. శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటరీలోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడంలో కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. గర్భవతులు ప్రతిరోజు ఐరన్ ఐరన్ ఫోలిక్ మరియు కాల్షియం మాత్రలు కచ్చితంగా వేసుకునే విధంగా గర్భవతికి మరియు ముఖ్యంగా భర్తకు , ఇతర కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం వల్ల ముందస్తు ప్రసవాలు, గర్భ స్రావాలను, తక్కువ బరువుతో శిశు జననాలను అరికట్టగలమని తెలియజేశారు. హై రిస్క్ గర్భవతులను సురక్షిత మాతృత్వం పొందే వరకు వైద్యాధికారులు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆశ నోడల్ పర్సన్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్, ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, డి పి ఓ రేనయ్య, డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శివ కుమార్, ఏపీఓ కోట్ర నిరంజన్, ఆశ నోడల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల దుకాణాలను తనిఖీ నిర్వహించిన వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి



మే 30 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని విత్తనాలు దుకాణాలు అయినా సవిత్రులు ఫెర్టిలైజర్స్ వారి దుకాణం నందు వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మరియు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తనిఖీలు చేయడం జరిగింది ముఖ్యంగా ఈ తనిఖీలు నందు డీలర్లకు విత్తనాలు ప్రభుత్వంతో ధృవీకరించబడిన సంస్థలను నుండి మాత్రమే తీసుకువచ్చి రైతులకు విక్రయించాలని మరియు మన మండలంలో వరి సాగు అధికంగా ఉంటుంది కాబట్టి మొలక శాతం నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే రైతులకు ఇవ్వవలసిందిగా మరియు విత్తనాలు రైతులకు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని మరియు రైతులు కూడా బిల్లులు పంట కాలం అయిపోయే వరకు భద్రపరచుకొని ఉండవలసిందిగా తెలిపారు అదేవిధంగా మండలంలోని రైతులకు విత్తనాలు అమ్మ చూపిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు గాని పోలీసు వారికీ సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొంది లైసెన్స్ కలిగిన డీలర్ల వరద రైతులు విత్తనాలను కొనుగోలు చేయవలెనని వారు తెలియజేయడం జరిగింది

# రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి.

నేల స్వభావాన్ని పరీక్ష చేయించాలి.
పంటలపై రైతులకు అవగాహన.
ఏవో భోగ శ్రీనివాస్.





ఖానాపురం మే 30 (వుదయం ప్రతినిధి) ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలు నాణ్యమైన మంచి విత్తనాలను నేల స్వభావాన్ని బట్టి విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలని కీటక విభాగపు శాస్త్రవేత్త ఎస్ ఓం ప్రకాష్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సేద్య విభాగపు అధికారిని బి మాధవి రైతులకు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటలు వేసుకునే ముందు నేల సుభావాన్ని పరీక్ష చేయించి ఆయా నేలకు తగ్గట్టు పండే పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులు ఎంపిక చేసుకొని పంటలు సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉంటుందని రైతులకు శాస్త్రవేత్తలు తెలుపుతూ, వ్యవసాయ శాఖ అధికారుల శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు రైతులు పాటించాలని తెలిపారు. అలాగే (ఖరీఫ్) సీజన్ వానాకాలంలో సాగు చేయబోవు వరి, పత్తి, మిరప, మొక్కజొన్న పంటలపైన రైతులకు అవగాహన కల్పిస్తూ, వానా కాలానికి అనువయినటువంటి దీర్ఘకాలిక మధ్య కాలిక స్వల్పకాలిక వరి రకాల గురించి వివరిస్తూ, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం చీడపీడల రక్షణ కలుపు యాజమాన్యం క్షుణ్ణంగా రైతులకు తెలుపుతూ, రైతులు రసాయనిక ఎరువుల యూరియా వాడకం తగ్గించి ఇతర ప్రత్యామ్నాయ జీవన సేంద్రియ పచ్చిరొటే ఎరువు పశువుల పెంట వాడాలని రైతులకు తెలుపుతూ, పంట మార్పిడి సుస్థిర వ్యవసాయ విధానం రైతులు అలవర్చుకోవాలని శాస్త్రవేత్తలు తెలిపినారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాలతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిఓను మర్యాదపూర్వకంగా కలిసిన పర్సన్ ఇంచార్జి చైర్మన్ గూగులోతు.



ఖానాపూర%శీ% మే 30 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ ఆధ్వర్యంలో డీసీఓ నీరజను తమ కార్యాలయంలో మర్యాదపూర్వ కలిసి పూల బొకే అందించి ప్రత్యేకతలు తెలిపారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్చార్జి చైర్మన్లు డీసీఓతో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని త్వరగా కొనుగోలు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీఓకు తెలుపుతూ, కష్టపడి పంటలు పండించే రైతునులకు ఎరువుల కొరత లేకుండా (ఖరీఫ్) వానాకాలం సీజన్కు సంబంధించిన ఎరువులను ముందస్తుగా ఆయా సొసైటీలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పర్సన్ ఇంచార్జి చైర్మన్ లు డిసిఓను కోరారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్చార్జి చైర్మన్లు చట్టపల్లి మురళి, సంకినేని రాజేశ్వర్ రావు, మారం రాము, చింతకింది వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4 నుంచి శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



నాగర్ కర్నూల్ మే 30(వుదయం ప్రతినిధి) జిల్లాలోని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురంలోని అత్యంత పురాతన శ్రీరంగనాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 4నుంచి 7 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్రహ్మోత్సవ వేడుకల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్త రంగాచార్యులు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జూన్ 4న అభిషేకం, తిరుమంజనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, రక్షా బంధనం, అంకురార్పణ, 5న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, గురుడ ముద్ద, భేరీ పూజ, దేవతాహ్వానం, 6న ఉదయం శ్రీ గోదా రంగనాయకస్వామి కల్యాణం, సాయంత్రం రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జూన్ 7న మహా పూర్ణాహుతి, చక్రస్నానం, దేవతోద్వాసన, ద్వాదశరాధన, ధ్వజారోహణం, కుంభ ప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, వినోదాచార్యులు, గంధం ప్రసాద్, చంద్రనారాయణ, వరదయ్య, దురెడ్డి రవీందర్ రెడ్డి, మారం మాధవ్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, మల్లికార్జున్, టీవీ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి ::బోగి సువర్ణ సురేష్



వరంగల్ ఈస్ట్ మే 30 (వుదయం ప్రతినిధి) వరంగల్ మైనారిటీ కాలనీలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం అందులో ముఖ్య అతిథిగా స్థానిక 37 వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పాల్గొని ఇంటింటికి వెళ్లి పిల్లలను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత చెప్పి పాఠశాల లలో చేర్పించాలని కోరడమైనది. ఈ సందర్భంగా బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాముల్లు, మధ్యాహ్నం భోజన సౌకర్యం ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యా బుద్దులు చెప్పుతారని అన్నారు. తల్లిదండ్రులు అలోచించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక మైనారిటీ పెద్దలు మోహిస్, మహమ్మద్, గట్టికొప్పుల బిక్షపతి, యాకుబ్, మోర్తాజా, పాఠశాల టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలోని ధాన్యం కొనుగోలు కేంద్రా శీను పరిశీలన.

సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గూగులోతు.



ఖానాపురం మే 30 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ%శీ% వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ పరిశీలించారు. సందర్భంగా సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాలు ఎప్పుడు పడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలుపుతూ రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని కొనుగోలు ఇన్చార్జులను సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఎల్లబోయిన ఆంజనేయులు, సొసైటీ పర్సన్ మెంబర్ వేములపల్లి సునీత, మాజీ ఎంపీటీసీలు మర్రి కవితరామస్వామి, బోడ పూలునాయక్, స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, సిబ్బంది కడుగూరి వినయ్, బండి వీరేష్ రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# డిసిఓను మర్యాదపూర్వకంగా కలిసిన పర్సన్ ఇంచార్జి చైర్మన్ గూగులోతు.



ఖానాపూర%శీ% మే 30 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ ఆధ్వర్యంలో డీసీఓ నీరజను తమ కార్యాలయంలో మర్యాదపూర్వ కలిసి పూల బొకే అందించి ప్రత్యేకతలు తెలిపారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్చార్జి చైర్మన్లు డీసీఓతో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని త్వరగా కొనుగోలు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీఓకు తెలుపుతూ, కష్టపడి పంటలు పండించే రైతునులకు ఎరువుల కొరత లేకుండా (ఖరీఫ్) వానాకాలం సీజన్కు సంబంధించిన ఎరువులను ముందస్తుగా ఆయా సొసైటీలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పర్సన్ ఇంచార్జి చైర్మన్ లు డిసిఓను కోరారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్చార్జి చైర్మన్లు చట్టపల్లి మురళి, సంకినేని రాజేశ్వర్ రావు, మారం రాము, చింతకింది వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ మండలం బోరెగాం గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు

ముధోల్, మే30 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు. అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము" అని స్పష్టం చేశారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు 65 వేల విరాళం

భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేటటౌన్ మే30(వుదయం ప్రతినిధి) నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ఏర్పాటుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి రూ.65వేల చెక్కును దేవాలయ నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. జూన్ 2వ తేదీ సోమవారం దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహావిష్కరణ ఉంటుందని, ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజ్ కుమార్ రెడ్డిని ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగిందని నిర్వాహకులు హన్మిరెడ్డి తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా పోచమ్మ తల్లి విగ్రహానికి అయ్యే మొత్తాన్ని రాజ్ కుమార్ రెడ్డి అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అమోఘ ఫ్యామిలీ రెస్టారెంట్.... నారాయణపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమోఘ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జరిగిన పూజలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు బాలకృష్ణ, నవీన్ కుమార్, శ్రీధర్, బలరాం, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, జేవీ.రావు, నాగురావు, నందుకుమార్, ఎం.సంతోష్, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 93 లక్షల రూపాయల యూజిడి పనులకు శంకుస్థాపన

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు



జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతీనగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, చైతన్య నగర్ కాలనీలలో 93 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న యు జి డి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ల పరిధిలో నూతన అంతర్గత రహదారులు, యుజిడీల నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, %నవీబొ% డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిర మండలంలో విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం.



మధిర మే 30 (వుదయం ప్రతినిధి): మధిర మండల పరిధిలో విత్తన దుకాణాల తనిఖీలో మధిర టౌన్ సి ఐ రమేష్ మండల వ్యవసాయ అధికారి కె. సాయి దీక్షిత్, సబ్ ఇన్స్పెక్టర్ మధిర రూరల్ లక్ష్మి భార్గవి విత్తన దుకానుదారుల లైసెన్సులు,విత్తనాల స్టాకును పరిశీలించడం జరిగింది.నకిలీ విత్తనాల వట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వర్షాకాలం సమీపిస్తున తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపిక లో జాగ్రత్త వహించాలి.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి, బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలి.బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోండి, అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోండి.లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దు, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వండి.గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.%×××% విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వండి. ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట పరంగా బాధ్యత వహించాల్సివుంటుంది. ఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయండి.

# మంత్రి శ్రీధర్ బాబు పేరుతో మహా మృత్యుంజయ హెూమం, అభిషేకం.



జయశంకర్ భూపాలపల్లి మే 30(వుదయం ప్రతినిధి) కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మహా మృత్యుంజయ హెూమం, అభిషేకం నిర్వహించారు శుక్రవారం మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రమ్య రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో కాళేశ్వరం లోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం లో ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనీ జన్మదినం సందర్భంగా మహా మృత్యుంజయ హెూమం పండితులతో ఘనంగా నిర్వహించారు అదేక్రమంలో శ్రీధర్ బాబు పేరు పై, వారి కుటుంబ సభ్యుల పేర్లపై అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, సీనియర్ నాయకులు షేకిల్, అమృతం సారయ్య, లేతకరి రవి, ఇనుముల సదువలి, మండల కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, శివరామకృష్ణ యూత్ నాయకులు తునూరి సంతోష్, పనేం శ్రీను పాల్గొన్నారు

# డీసీపీ జనార్ధన్ సేవలు స్ఫూర్తిదాయకం.!

-పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, మే 30(వుదయం జిల్లా ప్రతినిధి) : క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు డీసీపీ గా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హెూదా పదవీవిరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి.. నేటి తరం పోలీసులు డీసీపీ జనార్దన్ ఆదర్శం తీసుకోవాలని తెలిపారు.

# క్రీడలు స్నేహా భావాన్ని పెంపొందిస్తాయి




యాదాద్రి భువనగిరి/మే 30వుదయంపతినిధి:- మోత్కూర్ షటిల్ క్లబ్ సభ్యులు, క్రీడాకారుడు బదిలీపై వెళ్తున్న అడ్డగూడూర్ ఎస్సై నాగరాజును శుక్రవారం షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పూలమాల వేసి శాలువాగప్పి సన్మానించి మెమొంటోను అందజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని క్రమశిక్షణ అలవాటుతుందని అన్నారు ప్రస్తుతం మానవుని బిజీ జీవితంలో క్రీడలు ఎంతో విశ్రాంతి ఉపశమనాన్ని కలిగిస్తున్నాయన్నారు. వయస్సు తారతమ్యం లేకుండా, వృత్తిరీత్యా హెూదాల భేదం లేకుండా క్రీడా ప్రాంగణంలో కలివిడిగా ఉంటారని అన్నారు. క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమని, , ఉత్సాహానికి, ఆనందానికి దోహదపడుతాయని అన్నారు. వివిధ శాఖలలోని ఉద్యోగులు నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిగా ఉండే వారికి క్రీడల ఆడడం వల్ల ఎంతో ఉపశమనం లభిస్తుందని మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. నిత్యం తెల్లవారుజామున ఆట స్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినందనీయమన్నారు. షటిల్ క్లబ్ అధ్యక్షులు వెలిమినేటి. జహంగీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి మద్ది సోమేశ్వరులు, బరిగల రామచంద్రు పోచం సోమయ్య మద్రి అనిల్ కుమార్ ఘనగాని నరసింహ,అన్నపుయాకు, కాపర్తి. సైమన్, మోత్కూర్ రమేష్, అనబత్తుల వెంకన్న ,శ్రీను ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక కోర్సులతో ప్రారంభానికి సిద్ధంగా ఏటీసీ సెంటర్




ఖానాపూర్, మే 30(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభానికి సిద్ధమైందని ప్రిన్సిపాల్ బండి రాములు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కిష్టాపూర్ గ్రామంలో ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేశారని అయన పేర్కొన్నారు.ఇందులో విద్యార్థులకు రోబోటిక్, సోలార్ ఎలక్ట్రికల్ వెహికల్, తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఏటీసీ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నారని, జూలైలో అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.ఆసక్తి గల విద్యార్థులు నోటిఫికేషన్ వెలువడిన తర్వాత దరఖాస్తుల సమర్పించాలని ఆయన సూచించారు.

## కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందుల్ని అరికట్టాలని బిజెపి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారికి మెమోరండం



మధిర మే 30 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కల్తీ విత్తనాల బెడదను నివారించుటకు అధికారులు ముందుగానే స్పందించి కల్తీ విత్తనాలు, కల్తీ మిరప నారు, సుబాబుల్ జామాయిల్ తదితర పంటలకు సంబంధించిన విత్తనాలు, నర్సరీ మొక్కలు కల్తీ లేకుండా నాణ్యమైనవి రైతులకు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, కల్తీ పురుగు మందులు కూడా మార్కెట్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మధిర మండలం ఆధ్వర్యంలో మధిర వ్యవసాయ అధికారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. రైతులు కష్టాలలో ఉంటే ఈ కల్తీ విత్తనాలు పురుగుమందుల వల్ల దిగుబడులు తగ్గి రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని కావున అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, మండల నాయకులు దినకర్ మరియు వివిధ గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు

# డ్వాక్రా గ్రూపులలో... వారికే తెలియకుండా వారి డబ్బులు స్వాహా చేసిన సీసీ..

**బ్యాంకు నుంచి ఎనిమిది లక్షల కట్టాలంటూ నోటీసు రావడంతో అయోమయంలో పడ్డ డ్వాక్రా గిరిజన మహిళలు....**
**సుమారు 40 గ్రూపులు పైనే అవకతవకులు జరిగాయని గుర్తించిన అధికారులు.**
**విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు...**



మే 30 (వుదయం ప్రతినిధి) ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయం చేయాలని కోరిన భక్తుల నగరకు చెందిన డ్వాక్రా సంఘం మహిళ బాధితులు.పేద మహిళలందరూ తమ కాళ్ళపై తాము బతకాలని తమ పిల్లలు తమ కుటుంబ సభ్యులు అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు మహిళలు ముందడుగు వేసేందుకు వారిలో చైతన్యం పెంచడానికి ప్రభుత్వం సహకారం అందిస్తూ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ ఉంది దీంతోపాటు స్త్రీనిధి ద్వారా కూడా రుణాలు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందజేస్తుంది ఈ నేపథ్యంలో ఐకెపి కార్యాలయంలో పనిచేసే ఓ అధికారి తన చేతివాటం చూపిస్తూ కొన్ని సంఘాలలో వారికి తెలియకుండానే డబ్బులను స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.దీంతోపాటు డ్వాక్రా సంఘాలలో పనిచేసే కొంతమంది మహిళ నాయకురాలు లు కూడా సంఘాలలో డబ్బులను స్వాహా చేసినట్లు తెలుసుకొని కార్యాలయం ముందు ధర్నా చేసి ఆందోళన చేపట్టారు కొంతమంది మహిళలు.అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి మహిళలందరికీ రావలసిన డబ్బులు రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు ఈ క్రమంలోపలువురు డ్వాక్రా మహిళలు, గిరిజన డోక్రా సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తమ సమస్యను తీసుకుని వెళ్లారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన అందజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం బత్తుల నగర్ గ్రామస్తులు తమకు తెలియకుండానే ఐకెపి కార్యాలయంలో పనిచేసే సీసీ రాంబాబు అనే వ్యక్తి తమను మోసం చేసి గ్రూపులో డబ్బులు తీసుకున్నట్లుగా తమకు తెలియకుండానే ఈ సంఘటన జరిగినట్లుగా బ్యాంకు నుండి ఎనిమిది లక్షల కట్టాలని నోటీసు రావడంతో తాము ఆందోళన చెంది విషయం తెలుసుకుంటే అతను తీసుకున్నట్లుగా ఇస్తానని మాయ మాటలు చెబుతూ తప్పించుకుంటున్నాడని తమ డబ్బులు ఇప్పించాలని న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.వివరాలు సేకరించి బాధిత మహిళల డబ్బులను మోసం చేసి తీసుకున్న అధికారి వివరాలు సేకరించి తక్షణం ఉన్నతాధికారితో మాట్లాడి తమ ఒక న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. గిరిజన డ్వాక్రా మహిళలను మోసం చేసిన అధికారిపై చర్యలు వెంటనే తీసుకోవాలని తమకు జరిగిన మోసం మరొకరికి జరగకుండా ఇటువంటి సంఘటన పునరావతం కాకుండా చూడాలని కోరిన పలువురు స్థానికులు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మే 30(వుదయం ప్రతినిధి) రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ అంశం మినహా అన్ని ఆమోదం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (వుదయం ప్రతినిధి) రామచంద్రపురం మున్సిపాలిటీ సాధారణ సమావేశం శుక్రవారం చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది ఈ సమాసంలో 16 అంశాలతో ఎజెండా రూపొందించారు ఐదవ అంశంగా స్థానిక 23 వార్డులో చెరువుగట్టు వద్ద పురపాలక సంఘ కాలి స్థలము నందు కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ నిధులతో నెట్ క్రికెట్ ఓపెన్ జిమ్ చిన్న తరహా వ్యాపారం చేసుకునేందుకు షెడ్లు ధ్యాన కేంద్రం ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు చే ఆయా పనులకు అంచనాల రూపొందించారు అయితే దీనిపై మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ గుబ్బల గణపతి పెంటపేట దేవి ఇతర కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం తెలిపారు ఈ సందర్భంగా శివాజీ తదితరులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని చెరువుగట్టు అది చెరువు గనుక ప్రభుత్వం వారి అనుమతి తీసుకుని ఆయా పనులు చేపట్టాలని చెరువును డీ నోటి ఫై చేసిన తర్వాత ఆయా పనులను చేపట్టాలని అంతవరకు వాయిదా వేయాలని తీవ్రంగా వ్యతిరేకించారు అనంతరం మెజారిటీ సభ్యుల కోరిక మేరకు ఐదో అంశాన్ని వాయిదా వేసినట్లు చైర్ పర్సన్ ప్రకటించారు తొలుత పెహల్గం ఘటనలో వీరమరణం పొందిన జవాన్ కు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సభను జరపాలని కొ లమూరు శివాజీ సూచించడంతో సభ కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించి అనంతరం సభ కొనసాగించారు ఈ సమావేశంలో కమిషనర్ రాజు ఆయా శాఖల అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు

# సేవా భావంతో ఆసుపత్రిలో....

**అందరూ కలిసిమెలిసి పనిచేయాలని**
**2 కోట్ల.70 లక్షలతో ఆసుపత్రి నిర్మాణం కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం..**





మే 30 (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండల కేంద్రంలో పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన సౌకర్యాలతో వైద్యం అందించే నిమిత్తం 2 కోట్ల 70 లక్షలప్రభుత్వ నిధులతో నూతన ఆసుపత్రి భవనానికి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు శుక్రవారం నాడు భూమి పూజ చేసి నిర్వహించారు.ఆయనకు ఈ సందర్భంగాఘనంగా స్వాగతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలికారు.ఎమ్మెల్యే సమావేశంలో మాట్లాడుతూ బూర్గంపాడు మండల కేంద్రంలో ఆసుపత్రి కొత్త సంవత్సరంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి రెడీ అవుతుందని పేర్కొన్నారు.కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అనుకున్న సమయంలో డిసెంబర్ నెల పూర్తి అయ్యేలోపు పూర్తి చేయాలని జనవరి లో ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసుకుంటామని అందుకు తగ్గట్టుగా పనిచేయాలని సూచించారు.అప్పటివరకు డాక్టర్లు సిహెచ్సిలో అందుబాటులో ఉంటూ రోగులకు సేవలు అందించాలని సూచించారు ఏమైనా ఇబ్బందులు ఉన్న అవసరాలు ఉన్న తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే వైద్య బృందానికి తెలియజేశారు.రాబోయే రోజులలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి ముంపు బాధితులకు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు లేదా ఎత్తైన ప్రాంతంలో ఆవాసాలు ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని ముంపు బాధితులు కు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యేగా తను అండగా ఉంటానని పేర్కొన్నారు. గోదావరి ముంపు బాధితులకు తన వంతు కృషి చేస్తానని ఈ ప్రాంతం నుండి ఎత్తైన ప్రాంతానికి తరలించడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.పలువురు స్థానికులు ఆయనకు శాలువాలు కప్పి సత్కరించారు.అనంతరం ఆసుపత్రి సిబ్బంది వైద్య అధికారులతో రివ్యూ సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు. రాత్రి సమయాలలో ఆసుపత్రి లో సేవలు అందడం లేదని తన దృష్టికి వచ్చిందని అందుకు కారణం ఏమిటని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.సమస్య లేదు ఉన్న పరిష్కారం చేసుకొని బూర్గంపాడు మండల కేంద్రంలో వైద్య సేవలు పేదలకు అందేలాగా అందరూ తమ వంతు ప్రయత్నం చేయాలని కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా సేవా భావంతో ఆసుపత్రిలో అందరూ కలిసిమెలిసి పనిచేయాలని డాక్టర్లకు సిబ్బందికి సూచనలు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమంలో భజన సతీష్ భజన ప్రసాద్, పలువురు కాంగ్రెస్ నేతలు ఎంపీడీవో జములా రెడ్డి , తాసిల్దార్ శిరీష ముక్కంటేశ్వరరావు, పలువురు డాక్టర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు



జయశంకర్ భూపాలపల్లి మే 30(వుదయం ప్రతినిధి) కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ కోట రాజబాబు అన్నారు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు మరియు యువత తో పాఠశాల పున ప్రారంభం లో భాగంగా నూతన విద్యాసంవత్సరంలో బడిబాట,పాఠశాల అడ్మిషన్స్,మౌలిక సదుపాయాల కల్పన గురించి విద్యా ప్రమాణాల పెంపు విషయాలపై చర్చించే సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి వివిధ అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేయడం జరిగింది, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విద్యార్థులు ప్రశాంతంగా ఇంటిదగ్గర చదువుకునే అనుకూలమైన వాతావరణ కల్పించాలని విద్యార్థులను ఇతరులతో పోల్చకుండా ఉండాలని, ఆరోగ్యకరమైన పౌష్టికారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించడం జరిగింది కార్యక్రమంలో నాయకులు పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ కోట రాజబాబు మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలను కల్పించి వాటిని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తు పాఠశాలలు పునః ప్రారంభానికి జూన్ నెల మొదటి వారంలోనే బడిబాట కార్యక్రమం ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు దానిలో భాగంగా మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు విద్యాశాఖ పై ప్రత్యేక శద్రవహిస్తున్నారని మంథని ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను విద్యార్థుల కు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ ఎంపీపీ. బి రాణిబాయి,నాయకుడు ఐతా తిరుపతి రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టు ఫోరం

**రజ తోత్సవ సంబరాలకు తరలిరండి**
**జాతీయ కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్**
**143 జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ గౌడ్**



నారాయణపేటటౌన్ మే30(వుదయం ప్రతినిధి) తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో టిజెఫ్ రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు. గత 25 సంవత్సరాల క్రితం టీజేఎఫ్ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర తెలియజేస్తూ రెండు దఫాల్లో గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన ఏకైక జర్నలిస్టు యూనియన్ టీజేఎఫ్ అని పేర్కొన్నారూ. తెలంగాణ రాష్ట్ర అవతరణ. అనంతరం టి యు డబ్ల్యూ జే (హెచ్ 143)గా ఏర్పాటు అయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన టీజేఎఫ్ 25వ వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన హైదరాబాద్ మహానగరం జలవిహార్ లో నిర్వహించ తలపెట్టిన రథోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జర్నలిస్టులను కోరారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడిగే అనంతరామ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష లు విష్ణు వర్ధన్ రెడ్డి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సర్గం, జిల్లా కార్యదర్శి రహీం, సభ్యులు శ్రీనివాస్, అంబదాస్, వెంకట్రాములు, మధు, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన జన్నారం ఎస్సై



జన్నారం,మే 30(వుదయం విలేకరి) లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా డి.రమణమూర్తి స్థానిక సర్కిల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.ఇంతకాలం ఇక్కడ సీఐ గా విధులు చేపట్టిన అల్లం నరేందర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో శుక్రవారం రోజున సిఐ గా పూర్తిబాధ్యతలు స్వీకరించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ ని జన్నారం ఎస్సై రాజవర్ధన్ పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో పాటు మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా నూతన సిఐ రమణమూర్తి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని,గంజాయి, మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకూడదని, ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు చూడాలి.....

## మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి




కోదాడ సూర్యాపేట మే 30(వుదయం)సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లో ధాన్యం సేకరణ వ్యవసాయం ఇందిరమ్మ ఇండ్లు భూ భారతి పథకాలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నల్గొండ జిల్లా పంటలు ధాన్యం సేకరణ నీటిపారుదల విషయం లో రాష్ట్రం లోనే అత్యధికంగా ఉన్న జిల్లాగా పేరు గాంచిందన్నారు. భవిష్యత్తులో దేశ భాండాగారంగా నిలవాలని ఆకాంక్షించారు. జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి ప్రజా సేవకు పునరంకితం కావాలన్నారు.కృష్ణా జలాలను పూర్తిగా వాడుకునేందుకు యస్ ఎల్ బి సి టన్నెల్ ను పూర్తి చేశామన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాకు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు మంజూరు చేస్తామని దీనికి స్థల సేకరణ చేయాలని కలెక్టర్ లను కోరారు.రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం సేకరణ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి నీ అభినందించారు.గత సంవత్సరం తో పోలిస్తే ఇరవై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కువగా కొన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్,రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పట్టణ మూడో మహాసభలను విజయవంతం చేయండి..

## -పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్




రామకృష్ణాపూర్, మే 30 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయం లో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయాల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ లు హాజరై మాట్లాడారు. సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మున్సిపాలిటీలోని 22 బస్తి శాఖల సమావేశాలు నిర్వహించి అన్నీ బస్తి శాఖల నూతన కమిటీ లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఈ కమిటీ మూడు సంవత్సరాలు కొనసాగుతుందన్నారు. జూన్ 1 న జరిగే పట్టణ మహాసభలో పట్టణ కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి అనేక హక్కులు సాధించింది అని గుర్తు చేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి పౌలు, పెర్క సంపత్, పెండ్యాల కమలమ్మ, గాజుల మణెమ్మ, మరపెల్లి రవి, కుక్క దేవానంద్, గోడిసెల గురవయ్య, ఎగుడ మొండి, మాదాస్ శంకర్, షేకీర్, కౌడగని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

-టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు
-జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు
-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





జగిత్యాల మే 30: (వుదయం ప్రతినిధి) మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని,ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్,జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 30(వుదయం ప్రతినిధి) రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గణపురం మండలం బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్ తో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలకుండా వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని, అందుకు తగినంత మంది హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రతి రైస్ మిల్లు వద్ద రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసి దాన్యం వాహనాలు రోజుల తరబడి ఉంచొద్దని తక్షణమే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శుక్రవారం వరకు 12,319 మంది రైతుల నుండి 74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం ఈ సీజన్ నాటికి కొనుగోలు చేసిన దానికంటే ఈ సీజన్ లో 30435 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం,

## -జరిమానా తోపాటు జైలు జీవితం: సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి



మధిర మే 30 (వుదయం ప్రతినిధి) యువత చదువుని నిర్లక్ష్యం చేస్తూ డ్రగ్స్ కు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ భావి భవిష్యత్తును కోల్పోతున్నారని గంజాయి మాదకద్రవ్యాలు వాడటం తయారు చేయటం కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని జరిమానాలతో పాటు జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి సూచించారు. చెడు వ్యసనాలు వద్దు,పోరాటాలే ముద్దు అంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తారీకు నుండి జూన్ 10 వరకు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభోపన్యాసం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం వాసిరెడ్డి ఫంక్షన్ హాలు నందు శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ ప్రచార యాత్రను జడ్జి ప్రశాంతి డివైఎఫ్ఐ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐ నూతన దిమ్మెను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి ప్రశాంతి మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన కొంతమంది యువత పట్టుబడి చిన్న వయసులో కోర్టుకు వస్తున్నారని ఒక్కసారి వారికి శిక్ష పడితే వారి జీవితాలు నాశనం చేసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారని అన్నారు. డ్రగ్స్ తదితర వాటిని అరికట్టడం కోసం ఎన్నో చట్టాలు వస్తున్నా యువత చెడు దారిలో పయనిస్తూ చెడిపోతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని వారిని వాటి నుండి రక్షించడం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువ చైతన్య సైకిల్ యాత్ర ద్వారా జిల్లా యావత్తు ప్రచారం చేయటం మంచి ప్రోగ్రామ్ అని సైకిల్ యాత్ర ద్వారా యువత ను చైతన్య పరుస్తూ నష్ట నివారణ కోసం చేస్తున్న ప్రయత్నం అభినందించవలసిన పని అని కితాబు నిచ్చారు.ఆన్ లైన్ గేమ్స్ క్రికెట్ బెట్టింగులు యాప్స్ వలన ఆగమైపోతున్నారని సెలబ్రిటీలు యాడ్స్ ఇవ్వటం యువత వాటికి ఆకర్షితులై నష్టపోతున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల పైన కేసులు నమోదు అవుతున్నాయని జైలు జీవిత%శి% అనుభవిస్తున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడితే పది సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు జైలు జీవితం తప్పదని అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువత దురాలవాట్లకు బానిసలై వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్లకు తెలియటం లేదని వాళ్ళు కోరుకుంది దక్కకపోతే రక్తసంబంధీకుల పైన తిరగబడుతూ అఘా త్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ అనేది యువత ఫ్యాషన్ గా భావిస్తున్నారని చదువుకోటానికి జ్ఞాపకాశక్తి ఉండటం కోసం డ్రగ్స్ వాడుతున్నారని వీటివలన వారి బ్రతుకులతో పాటు కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుందని గ్రహించలేకపోతున్నారని తెలిపారు. ప్రచార యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరిస్తే కొంతమంది అయినా మారటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఆర్ రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ కోసం డి వై ఎఫ్ ఐ యూత్ చేపట్టిన యువ చైతన్య సైకిల్ ప్రచార యాత్ర చాలా మంచి కార్యక్రమం అన్నారు. డ్రగ్స్ కు బానిసలై యువత దొంగతనాలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటున్నారని వారి కలలను నిరాశ పరుస్తున్నారని బిడ్డలు చెడు వ్యసనాలకు బానిసలైపోయారని, పరిస్థితులను తట్టుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. విదేశాల నుండి వచ్చిన సంస్కృతిని యువత ఆచరిస్తున్నారని మంచి చదువులు చదువుకొని వారి జీవితాలకు బంగారు బాట వేసుకోవాల్సిన యువత ఈ మహమ్మారి డ్రగ్స్ కు అలవాటై చెడిపోతున్నారని అన్నారు. యువ చైతన్య సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి యువత ఆలోచన విధానాల మార్పు కోసం చేసే ప్రయత్నం చాలా మంచిదని హర్షించదగినదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,స్థానిక ఎస్సై రమేష్, మండల వైద్యాధికారి ప్రశాంత్, లాయర్ అసోసియేషన్ నాయకులు దిరిశాల జగన్మోహన్ రావు, గంధం శ్రీనివాసరావు, సతీష్, బీవీకే చైర్మన్ శ్రీనివాసరావు, విశ్రాంతి ఉద్యోగుల కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు,దివ్వెల వీరయ్య, యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దివ్వెల వీర ఆంజనేయులు, రామిశెట్టి సురేష్,తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీ లను అందచేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి.

## -కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ ప్రత్యేక పాత్ర పోషించారు.

పరకాల మే 29 (వుదయం ప్రతినిధి): హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాలు మరియు డివిజన్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీ, డైరీ లను టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తునే ప్రతిపక్ష ఆరోపణలను తిప్పికొట్టడంలో వేగంగా సమయోచితంగా స్పందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని,ప్రత్యర్థి పార్టీల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతునే మన పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.మీరంతా కలిసికట్టుగా పని చేస్తున్నందునే కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళుతున్నాయన్నారు. కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేహాల్, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాగంపేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శన.

**ప్యాడి క్లీనర్ తో ధాన్యాన్ని శుభ్రం చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్.**
**త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలి.**
**జిల్లా కలెక్టర్ సత్య శారద.**

ఖానాపురం మే 30 (వుదయం ప్రతినిధి) రైతుల వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని కొనుగోలు ఇన్చార్జిలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. మండలంలోని రంగంపేట గ్రామంలోని చెన్నారావుపేట సొసైటీ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రంలోని ప్యాడి క్లీనర్ తో శుభ్రం చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అదనపు కలెక్టర్ అధికారుల బృందం పరిశీలించారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి 17 లోపు మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఆయా మిల్లులకు త్వరగా తరలించే ప్రయత్నం చేయాలని కొనుగోలు ఇన్చార్జిని ఆదేశిస్తూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన రైతులు నష్టపోకుండా చూడాల్సిందిగా సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు ఇన్చార్జి కొలగాని రాఘవులు కలెక్టర్కు వివరిస్తూ నేటి వరకు కొనుగోలు కేంద్రంలోని195 మంది రైతుల వద్ద ఇరవై ఒక్కవేల 530 బస్తాలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆయా మిల్లులకు తరలించామని తెలుపుతూ 145 మంది రైతుల ఖాతాలో డబ్బులు జమైనట్లు కలెక్టర్కు వివరించారు. ఇంకా 4300 బస్తాల కంటే ఎక్కువ వరి ధాన్యం సెంటర్ పరిధిలో లేదని కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ కిష్టయ్య,సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, ఆర్డిఓ ఉమారాణి, పీఎంవో సురేఖ, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్రారెడ్డి,







ఆర్ఐ స్వామి, ఎంఆర్ఐ గాయత్రిరావు, రికార్డ్ అసిస్టెంట్లు ఐలేష్, సుధాకర్, రవి, గోవర్ధన్, స్వామి రైతులు ఆమాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ







నారాయణపేటటౌన్ మే30(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ సహాయంతో చేనేత కార్మికులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రాణి అహిల్యాబాయి 300 వ జయంతి ఉత్సవాలను జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 18 వ శతాబ్దంలోనే చేనేత పరిశ్రమకు చేయూతనిచ్చి మహిళా సాధికారతకు బాసటగా నిలిచారని ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్,సీనియర్ నాయకులు నాగరావు నామాజీ,రతంగ్ పాండురంగ రెడ్డి, పగడాకుల శ్రీనివాస్ , లక్ష్మీకాంత్ రెడ్డి, లక్ష్మీ శ్యాంసుందర్, కార్యకర్తలు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు...

**-2 వేల రూపాయల జరిమాన...**
**-నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు...**
**-జిల్లా సు పరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

కజగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తు తెలియని మహిళా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలంలో దొరికిన ఆధారాలు ఒక పర్సు అందులో గల పాన్ బ్రోకెర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభించగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న 29 సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది తన యొక్క భర్త 14 సంవత్సరాల క్రితం తనని విడిచి పెట్టి పోయాడు తేది 19 10 2018రాత్రి సమయంలో మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్ష్మీపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి అయిన నక్క వంశీ పెళ్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది ఆమె ఇంటి నుండి వెళ్ళేటపుడు నీలి గోధుమ రంగు టాపు నీలి రంగు ప్యాంటు నీలి రంగు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది ఆమె లక్ష్మీపూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయలతో వెల్లిపోయినదని కాలనీ వాళ్లు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని వయస్సు 24 సంవత్సరాలు లక్ష్మీపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి జగిత్యాల జిల్లా అండ్ సెషన్ జ్యూడిషియల్ జ్యూడీషియల్ నిందితుడు నక్క వంశీ (24) కి జీవిత ఖైదీలతో పాటు 2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు ఇట్టి కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ఇట్టి శిక్షలు పడటానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్ అదే విధంగా పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సిఐ లు లక్ష్మీ బాబు కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్ఐ జి శ్రీకాంత్ యం కిరణ్ కుమార్ కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు

# అధికారులపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఆగ్రహం



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు పట్టాల, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, అదికారుల తీరుపై మండిపడ్డారు...అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో చిన్నాగూడూరు మండల అదికారులు పూర్తిగా విఫ్లమయ్యారు తెలిపారు.. సామాన్య ప్రజల ఇంటి ముందు ఉన్న ఇసుకను అధికారులు సీజ్ చేసి... మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మరియు రెడ్యానాయక్ అనుచరుల ఇసుక డంపులను అదికారులు సీజ్ చేయలేక పోయారుని తెలిపారు.. అధికారుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, కాలా రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం, మండల అధ్యక్షుడు జగదీష్, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్, శీలం శ్రీనివాస్, మాద శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర వెంకన్న, తాసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, తారా చందు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో విక్రమ్ రావు గెలుపుకు కృషి చేయాలి:

**ఎమ్మెల్యే గడ్డం వినోద్**



బెల్లంపల్లి, మే30 (వుదయం ప్రతినిధి)జూన్ నెలలో జరిగే దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలలో ముగ్గురు ఎమ్మెల్యేలు బలపరుస్తున్న కాసిపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావు గెలుపుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పార్టీ నాయకులు కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆదివాసి కార్మిక సంఘం తరపున బరిలో ఉన్న విక్రమ్ రావుకు నాతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మా బొజ్జు పటేల్ ల ఉమ్మడి అభ్యర్థి విక్రమ్ రావు అని తెలిపారు.కాసిపేట మండలం దేవపూర్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. కార్మిక సోదరులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం ఓరియంట్ కంపెనీ కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకొస్తామని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ బలపరుస్తున్న విక్రమ్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలివిక్రం రావు ఆదివాసి యూనియన్ నుండి నిలబడుతున్నాడు ఆ రోజుల్లో లక్ష మంది ఉద్యోగాలు కాపాడింది మా నాన్నగారైన స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి (కాకా) వెంకటస్వామి అని గుర్తు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ గారు చెన్నూర్ ఎమ్మెల్యేగా మేము గెలిచిన తర్వాత హింస లేకుండా పాలన చేస్తున్నామని అన్నారు.కార్మికుల కోసం కొట్లాడిన ఫ్యామిలీ మాది నేను చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూ దందా ఇసుక దందా సెటిల్మెంట్ మాఫియాను దూరం పెట్టడం జరిగిందని తెలిపారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెల్మ బొజ్జు మాట్లాడుతూ దేవాపూర్ సిమెంట్ కంపెనీ పరిసరాల్లో ఆదివాసులు ఎక్కువ ఉంటారు. గెలిచాక మా వాళ్ళను గౌరవించి న్యాయం చేయాలని అన్నారు. ఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ కు సపోర్ట్ చేయాలని ఆదివాసి నాయకులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివాసి నాయకులు అందరూ ఐక్యతతో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జాతర రజతోత్సవంకు జర్నలిస్టులు తరలిరావాలి..

**టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్**



కోరుట్ల మే 30 (వుదయం ప్రతినిధి) జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకుందామని టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల జాతర పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టు లు తరలిరావాలని పిలుపు నిచ్చారు టీయూడబ్ల్యూజె టీజెఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలన్నారు 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించిందన్నారు ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తి సందర్భంగా హైదరాబాద్ లో జర్నలిస్ట్ ల జాతర నిర్వహిస్తున్నామని ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు ఈ జాతరకు మనతో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ రాజుకుమార్ ప్రభాకర్ సంతోష్ సతీష్ రాజేందర్ ముకేశ్ పరందాం సతీష్ నవీన్ నంద్యాడపు శ్రీనివాస్ సురేష్ సాజిద్ సలావోద్దీన్ జిల్లా శ్రీనివాస్ లక్ష్మణ్ షికారి గోపి రాజేందర్ నర్సింహమూర్తి రాకేష్ గణేష్ హైమద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, మే30 (వుదయం ప్రతినిధి) నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం టేకులపల్లిలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు గొల్లగట్టు, కన్నెపల్లి గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తహశిల్దార్ శ్రావణ న్మార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో పారదర్శకంగా వ్యవహరించాలని, జాబితాలో అర్హత గల వారి వివరాలు మాత్రమే ఉండాలని తెలిపారు. టేకులపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో మొక్కలకు నీటిని అందించి జిల్లాలో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్లు లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి నిబంధనలకు లోబడి ధృవపత్రాలు జారీ చేయాలని తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారుల జాబితా రూపకల్పన పకడ్బంధీగా చేపట్టాలని, అనర్హుల వివరాలు జాబితాలో ఉ ఒడకూడదని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, చేర్పులు, మార్పుల కొరకు అందిన రేషన్కార్డుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల వివరాలతో జాబితా తయారు చేయాలని తెలిపారు. మండలంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# డబ్బులు అడుగుతే నాకు ఫోన్ చేయండి..

- **అధికారులు శ్రేణులకు ఒక్క రూపాయి ఇవ్వవద్దు..**
- **అపోహలు.. అవినీతి లేకుండా లబ్ది**
- **ఇసుక దొంగల్ని పట్టుకోండి..**
- **ఇసుక ఫ్రీగా తోలుకోవాలి.. అధికారులకు చెప్పాను..**
- **అధికారులే అక్రమార్కుల దగ్గర లాలూచ**
- **ఇసుక డంపుకు 2000..**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ 25 కళ్యాణ లక్ష్మి చెక్కులు.. గృహాలకు ఉచితంగా అందించడం ఆరోగ్యశ్రీ 500 కే ఉన్న ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం అదేవిధంగా మా విద్యార్థుల్లోకానికి నిరుద్యోగ యువతకు 60000 ఉద్యోగాలు కల్పించాలన.. అంతేకాకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తూ ఆ రేషన్ కార్డుల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేవలం రూపాయికి కిలో చొప్పున మరి రేషన్ కిరాణా షాపుల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి మరియు ఒక మాత్రమే సన్నబియ కార్యక్రమం చేపట్టినం అంతేకాకుండా నియోజకవర్గానికి 3500 చొప్పున ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రమంతా మరి ఇందిర మైండ్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ముందు తీసుకెళ్తా ఉన్నాం మా అక్కలారా మా అక్కలకు అందరికీ వడ్డీ లేని రుణాలు సంవత్సరంలో దాదాపు 505 కోట్లు డ్వాక్రా గ్రూప్ మహిళలకు మరి ఇవ్వడం జరిగింది మహిళల్ని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా బలోపేతం చేయడం కోసం మహిళల్ని శక్తిమంతులుగా చేయాలని ఉద్దేశంతోని గత పది సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురై చేస్తే మన నాయకుడు రేవంత్ రెడ్డి గారు వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలు ఇచ్చి స్కూల్ యూనిఫాంలో కుట్టించే కార్యక్రమం పెట్రోల్ బంకులు నిర్వహించే కార్యక్రమం ఆర్టిసి బస్సులు కొనుగోలు చేసి వాటిని నిర్వహించే కార్యక్రమం ఇందిరా శక్తి కాంట్ మహిళా క్యాంటీన్లు నిర్వహించే కార్యక్రమం ఇవన్నీ మహిళా ద్వారా చేపడుతున్నారు ఈ రాష్ట్రంలో ఏ పథకం తీసుకున్నగాని ముందు వరుసలో మహిళలకు ఇచ్చిన మరి ఇన్ని కార్యక్రమాలు రాజ్యం వికాసం ఉద్యోగాలు రాని నిరుద్యోగ యువతకు 50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించే రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని కూడా ముందు తీసుకెళ్తా ఉన్నాం మరి మిత్రులారా మహిళలకు అదేవిధంగా విద్యార్థుల్లోకానికి రైతాంగాన్ని అందర్నీ అన్ని సామాజిక వర్గాలని అభివృద్ధి చేస్తూనే మరి బీసీ కులగలను చేసినం 24న్న రిజర్వేషన్ ని 42 తీసుకెళ్లే కార్యక్రమం తీసుకెళ్తా ఉన్నాం.. ఉన్నదాన్ని 42 శాతం తీసుకువెళ్లే కార్యక్రమం ఉంది.. కులగలనా తోపాటు ఎస్సీ వర్గీకరణ కూడా చేపట్టిన.. జరగాలని అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలని చెప్పేసి మా దళిత సోదరుల చిరకాల ఆకాంక్షను మరి నెరవేర్చడం మా బంజారా సోదరులకు సేవాలాల్ జయం సేవలాల్ గారి జయంతి రోజున ఆప్షనల్ హాలిడే ప్రకటించి ప్రభుత్వ సహాయంతోని మరి సేవాలాల్ గారి జయంతి నిర్వహించే విధంగా నిధులు కేటాయించడం జరిగింది.. మరి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ పంపించడం జరిగింది.. ముందు తీసుకెళ్లే కార్యక్రమం రాష్ట్రంలో సాగుతోంది నిధులు అదేవిధంగా 200 కోట్లతోనే ఇంటెగ్రేటెడ్ పాఠశాల అదేవిధంగా అడ్వాన్స్ టెక్నాలజీ కాలేజీ కూడా డోర్నకల్ రాబోతా ఉంది... గత ప్రభుత్వం కేవలం కాంట్రాక్టర్లు టిఆర్ఎస్ నాయకులు మాత్రమే అక్కడ లబ్ధి పొందుతే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఈయన సంవత్సర కాలంలో మరి కార్యకర్తలు కాకుండా నాయకుల్ని కాకుండా కేవలం మీదనే దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు పోతావుంది మిత్రులారా చూస్తే పంట మొత్తం పండి పంట కోతలు అయిపోయిన తర్వాత దళారులు మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత చివర్లో సెంటర్లు చివర్లో సెంటర్లు పెట్టి.. పేపర్లు ప్రకటిస్తూ కొనుగోలు కేంద్రాలు చివర్లో ప్రకటించేది కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేసిన తర్వాత ఆ ధాన్యాన్ని డెలివరీ చేసేది డెలివరీ చేసిన ధాన్యంలో పది కిలోల తరుగు చేసిండు.. కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వరి కోతలు మొదలవక ముందే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కాంటాల్లో కూడా ఇలాంటి తరువుల లేకుండా రైస్ మిల్లల ఏ సినిమా లేదా మాట్లాడారు.. కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి జనాభా ప్రాతిపదికన మరి ఇందిరమ్మ ఇల్ల మున్సిపాలిటీ అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు కలిపి 615 ఇండ్లు డోర్నకల్ మండలానికి ఇస్తావున్న.. నిరుపేదలలో గతంలో చాలా జాబితాలో మీ పేర్లు పెట్టి మీరు ఇల్లు కట్టుకోకపోయినా గానీ మీ పేర్ల మీద డబ్బులు ఎత్తుకొని చాలామందిని మరి హిందీలో లబ్ధిదారుల లిస్టు ఇల్లు లేని వాళు ళ్ళ ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది... ప్రతి ఊరికి ప్రతి గ్రామానికి ఇల్లు ఇస్తున్నాం రాజేందర్ సింగ్ చేయండి.. మరి మిత్రులారా ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇల్లు ఇచ్చే ప్రక్రియ చేపట్టిన గత ప్రభుత్వంలో గ్రామాలకు 50 ఇండ్లు ఇచ్చినట్టు ఇచ్చి ఒక్కొక్కరి దగ్గర మూడు లక్షలు రెండున్నర లక్షలు వసూలు చేసింది.. పేదవాళ్లకే ఇయ్యాలే మొదటి వరుసలో అస్సలు ఇల్లు రాకుండా ఉన్నవాళ్ళకి ఇవ్వాలని చెప్పి ప్రభుత్వం యంత్రాంగం చేసి మరి కొన్ని కండిషన్లో స్టిక్ కండిషన్లు ఉన్నాయి.. అవసరం ఉంది దాదాపు నేను గతంలో చెప్పిన ఈ మండలంలో 12,000 ఇండ్లు ఇప్పటికి ఉంటే ఇంకా 12 వేల ఇల్లు అవసరం ఉన్నాయి..సరే ఎవరైనా మేనేజ్ చేసి ఉ ండొచ్చు కానీ.. అవినీతి గాని లేకుండా నిష్పక్షపాతంగా నిరుపేదలకు



ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టిన... మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఒంటరి మహిళలకు చిన్న వయసులో భర్తలు కోల్పోయిన మా ఆడపడుచులకు మొదట అవకాశం ఇచ్చిన.. సోదరులకు మొదటి అవకాశం ఇయ్యమని చెప్పిన వికలాంగులకు తెలంగాణ ఉద్యమకారులకు మొదటి అవకాశం ఇవ్వమని చెప్పి నేను చెప్పడం జరిగింది.. మొదటి వరుసలో ఒక్కరికి మాత్రమే ఇచ్చే కార్యక్రమం చేపట్టినం.. ఈరోజు 615 ఇండ్లు ఏ విధంగా అయితే మొదటి విడత ఇస్తున్నమో ఇంకో నాలుగు నెలల లోపే రెండో పడతాయి... మొత్తం పది సంవత్సరాల్లో వాళ్ళు కట్టిన ఇండ్లు 200 అయితే మనం కేవలం ఒక్క విడుదలనే 600 ఇల్లు కట్టుకొని కట్టుకుంటున్నాం.. నాలుగు విడతల్లో 2400 ఇల్లు మీకు నిరుపేద కుటుంబాలకు అందియ్యబోతున్నాం కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీసుకోవాలి... ఇప్పుడు మిగిలిపోయిన మూడో విడతలో వారిని కూడా తీసుకొచ్చి ఇల్లు ఇచ్చే బాధ్యత మాది.. ఎలాంటి అపోహలకు అనుమానాలకు మీరు పోవాల్సిన అవసరం లేదు.. అదేవిధంగా బాత్రూంలో బిల్లు రావాలని కారు గుర్తుకు ఓటేస్తానంటేనే టిఆర్ఎస్ కండువా కప్పుకుంటానని ఇచ్చేది వాస్తవ కాదా ఈ సంవత్సరంలో రామచంద్రనాయక్ గాని రామచంద్రనాయక్ గారి మీద ఒక్కసారి ఆలోచించాలి... పార్టీలకతీతంగా ఎవరు సీఎం చెక్కులకు బిల్లులు పెడితే వాళ్లకు చెక్కులు ఇస్తున్న .. నాయకుని పట్టుకొని పోయి కాళ్ళు మొక్కుతా ఇచ్చేది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మా నాయకుల ద్వారా మీ ఇంటికి మీ గ్రామాలకే పంపిస్తున్నా... కాంగ్రెస్ పార్టీ నాయకుల గతంలో ఇయ్యకపోయేది కానీ టిఆర్ఎస్ నాయకులకు టిఆర్ఎస్ కార్యకర్తలకు టిఆర్ఎస్ అని చెప్పుకునే ప్రతి ఒక్కరికి నేను ఇస్తాను... లేకుండా పార్టీలతో సంబంధం లేకుండా సీఎంలు చెక్కులు గాని దయచేసి మీరు చేయాల్సింది ఏంటంట ఇల్లు 277 తీసుకుంటారో ఈ వారంలోనే మీరు పెట్టుకోవాలి. ఎందుకంటే.. బుగ్గేసినంక భూమి పూజ రోజు మీరు ఫోటో దిగితేనే మీరు నమోదు అయినట్లు లెక్క.. పెట్టండి అదేవిధంగా ఫోటో దిగండి ఫోటో... పిల్లలకు లక్ష రూపాయలు ఇస్తున్నాం స్లాబ్ కి ఇంకో లక్ష రూపాయలు ఇస్తున్నాం గృహప్రవేశానికి లక్ష రూపాయలు ప్రతి సోమవారం డబ్బులు అడుగుతే నాకు ఫోన్ చేయండి.. మీరు గాని మీరు కొలీగ్స్ గాని ఎక్కడైనా మండలంలో ఏదైనా జరుగుతే కొంచెం ఇలాంటి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.. తప్పకుండా ఈ నియోజకవర్గంలో డోర్నకల్ మండలానికి విడతకు 600 చొప్పున నాలుగు విడతలుగా 2400 ఇండ్లు వాళ్ళు 10 సంవత్సరాలలో మొత్తం డోర్నకల్ 24 నుంచి 2500 ఇయ్యబోతున్నాం. కాబట్టి విద్యార్థులను మహిళలన ఆర్థికంగా బలం వ్యక్తం చేసే కార్యక్రమాలు ఆస్తులు మోడీ వచ్చిన తర్వాత 100 రెట్లు పెరిగినాయి.. కాంట్రాక్టులు టిఆర్ఎస్ నాయకులు వాళ్ళ ఫ్యామిలీ కుటుంబ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం నాలుగైదు తరాలు తినేదానికి సంపాదించుకునే కార్యక్రమాలు వారు బిడ్డలు ఏ విధంగా చదువుకోవాలని.. అదేవిధంగా ఐక్యంగా ముందు సాగాలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మా మీడియా మిత్రులతో సహా అందరి తీసుకోవాలి.. ఏ కార్యక్రమం చేసిన పేదవాళ్లకోసమే ఆరు రోజులు కట్టెల పొయ్యిలు ఉండేటి.. అవునా కాదా పేద వాళ్లకు భూములు పంచిందంటే కాంగ్రెస్ ప్రభుత్వం..తప్పు జరుగుతే తప్పు అని చెప్పండి అన్యాయం చేస్తే అన్ని ఏ పార్టీ అయినా అందరు మనవాళ్లే... మరి ఇటు నన్ను అటు పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత మీది మరి దయచేసి మీరందరూ సహకరిస్తామంటే.. యూత్ విభాగం కాంగ్రెస్ పార్టీలో పనిచేసే గ్రామాల్లో నుండి బూతులు నుండి పనిచేసే యూత్ సోదరులు మిత్రులు ఐవైసీ లో అప్ లో మీరందరూ మరి చేరి యాప్ లో చేరి మీరు అప్లోడ్ చేసుకొని డౌన్లోడ్ చేసుకొని దాంట్లో చేసే కార్యక్రమాలను దాంట్లో మీరు గనక మీరు అప్లోడ్ చేస్తే మీకు స్కోర్ పెరుగుతుంది రేపు ఏదైనా పదో వచ్చినప్పుడు మీరు ట్రాక్ చూపిస్తది..

# బిజినెస్



## బంగారం నిల్వలను పెంచిన ఆర్బీఐ..




బంగారం సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. అలాగే ఇది విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగం. ప్రపంచ అస్థిరతను, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఆర్బీఐ బంగారంలో తన వాటాను పెంచుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రికార్డు స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్బీఐ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2025 నాటికి మొత్తం 879.58 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. ఇది ఒక సంవత్సరం క్రితం 822.10 మెట్రిక్ టన్నులు. అంటే, FY25లో 57.48 మెట్రిక్ టన్నుల పెరుగుదల ఉంది. FY25 లో ఆర్బీఐ తన బంగారు నిల్వలను పెంచడమే కాకుండా ప్రపంచ స్థాయిలో భారతదేశ ఆర్థిక బలాన్ని కూడా బలోపేతం చేసింది. నివేదిక ప్రకారం, మార్చి 31, 2024 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం విలువ రూ. 2,74,714.27 కోట్లు. ఇది మార్చి 31, 2025 నాటికి రూ.4,31,624.80 కోట్లకు పెరిగింది. అంటే 57.12 శాతం పెరుగుదల ఉంది. ఈ పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది 57.48 మెట్రిక్ టన్నుల అదనపు బంగారం కొనుగోలు, రెండవది అంతర్జాతీయ బంగారం ధరల పెరుగుదల. అలాగే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం. మార్చి 31, 2025 నాటికి బ్యాంకింగ్ శాఖ వద్ద మొత్తం 568.20 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. గత సంవత్సరం ఇది 514.07 మెట్రిక్ టన్నులు. 2024లో 308.03 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఇష్యూ విభాగంలో మార్చి 31, 2025 నాటికి 311.38 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. బంగారం సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. అలాగే ఇది విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగం. ప్రపంచ అస్థిరతను, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఆర్బీఐ బంగారంలో తన వాటాను పెంచుతోంది. ఈ సంవత్సరం ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ 8.2 శాతం పెరిగి రూ.70.47 లక్షల కోట్ల నుంచి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకుంది. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం దేశీయ, విదేశీ పెట్టుబడుల పెరుగుదలతో పాటు బంగారు నిల్వలు వేగంగా పెరగడం.

## రిటైర్డ్ ఉద్యోగులకు

### పన్ను పోటు నుంచి రక్షణ..



భారతదేశంలోని పౌరులు నిర్ణీత ఆదాయం దాటిన ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఉద్యోగులు ఆదాయపు పన్ను విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మాత్రం ఆదాయపు పన్ను ఫైల్ చేసే సమయంలో కొన్ని ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి ఇబ్బందులు లేకుండా వారికి పన్ను బాధ నుంచి విముక్తి కల్పించేలా ఆదాయపు పన్ను శాఖ ఇటీవల ఓ నోట్‌ను విడుదల చేసింది. ఆదాయపు పన్ను శాఖ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పదవీ విరమణ చేసిన వ్యక్తులకు వర్తించే పన్ను మినహాయింపులు తగ్గింపులను వివరిస్తూ "రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యక్ష పన్నుల కింద ప్రయోజనాలు" అనే శీర్షికతో ఇటీవల ఒక బ్రోచర్‌ను విడుదల చేసింది. పదవీ విరమణ చేసిన వ్యక్తి వయస్సు 60 సంవత్సరాలుగా నిర్ధారించి పెన్షన్లు, గ్రాట్యుటీ, సెలవు ఎన్‌క్యాష్‌మెంట్, వైద్య ఖర్చులు, వడ్డీ ఆదాయాలను ఎలా పరిగణిస్తారో? పేర్కొన్నారు. ముఖ్యంగా పాత, కొత్త పన్ను విధానాలకు మార్గదర్శకత్వాన్ని తెలుపుతుంది. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన పన్ను చెల్లింపుదారులకు మద్దతు ఇవ్వడానికి రూపొందించారు. పాత విధానం ప్రకారం సీనియర్ సిటిజన్లు (60-80 సంవత్సరాలు) రూ. 3 లక్షల ప్రాథమిక మినహాయింపును పొందుతారు అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లు (80ం) రూ. 5 లక్షల మినహాయింపును పొందుతారు. కొత్త విధానం ప్రకారం వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వ్యక్తులకు మినహాయింపు రూ.3 లక్షలు ఉంటుంది. జీతాలు మినహాయింపు పరిమితిని దాటిన తర్వాత స్వతంత్ర యాన్యుటీ ప్లాన్ల నుంచి వచ్చే పెన్షన్లపై ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయంగా పేర్కొంటూ పన్ను విధిస్తారు. 2020-21 సంవత్సరం నుంచి పాత విధానంలో రూ. 50,000 తగ్గింపు అనుమతిస్తున్నారు. కొత్త విధానంలో 2025-26 సంవత్సరం నుంచి ఈ తగ్గింపు రూ. 75,000కి పెంచారు.

## ఆ ఎఫ్‌డీ పథకాల్లో వడ్డీ ఎంతో స్పెషల్..!



ఇటీవల చాలా ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం రెండుసార్లు రెపో రేటును తగ్గించింది. ఇది బ్యాంకుల ఎఫ్‌డీ రేట్లను కూడా ప్రభావితం చేసింది. అయితే కొన్ని బ్యాంకులు ఇప్పటికీ పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ప్రత్యేక ఎఫ్‌డీ పథకాలను అందిస్తున్నాయి. ఇవి సాధారణ ఎఫ్‌డీల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తున్నాయి. స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ అనేది వాస్తవానికి పరిమిత కాలానికి ప్రారంభించబడిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం. దీని కాలపరిమితి కూడా ప్రత్యేకంగా ఉంటుంది. 444 రోజులు, 400 రోజులు లేదా 300 రోజుల వ్యవధితో ఈ పథకాలను బ్యాంకులు అందిస్తాయి. సాధారణంగా బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల కంటే ఈ స్కీమ్స్‌లో వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఈ స్కీమ్ పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. కాబట్టి త్వరిత నిర్ణయం తీసుకోవడం ద్వారా పెట్టుబడి పెట్టడానికి ఒక అవకాశమని నిపుణులు చెబుతున్నాయి. అలాగే తక్కువ రిస్క్ పెట్టుబడి ఎంపికగా స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్స్ ఉంటాయి. సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లు అదనపు వడ్డీ రేటు ప్రయోజనాన్ని పొందవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అమృత్ వృష్టి యోజన కింద 444 రోజుల వ్యవధితో స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్‌ను అందుబాటులో ఉంది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 6.85 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ ఇస్తున్నారు. అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.45 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ నూతన వడ్డీ రేట్లు మే 16, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. కెనరా బ్యాంక్ రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.75 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ రేట్లు ఏప్రిల్ 10, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా స్క్వేర్ డ్రైవ్ డిపాజిట్ పథకం కింద 444 రోజుల ఎఫ్‌డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నారు. సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.70 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ సవరించిన రేట్లు మే 5, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇండియన్ బ్యాంక్‌నకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్ ఐఎన్‌డీ సెక్యూర్ 444 రోజులకు అందుబాటులో ఉంచారు. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.15 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.65 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ పథకం 2025 సెప్టెంబర్ 30 వరకు ఖాతాదారులకు అందుబాటులో ఉండనుంది.

## ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు రెట్టింపు




ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ భారీ నష్టాలను మూటగట్టుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.870 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.416 కోట్ల నష్టాలతో పోల్చితే రెట్టింపు పైగా పెరగడం గమనార్హం. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ కూడా 59.48 శాతం క్షీణించి రూ.611 కోట్లకు పరిమితమయ్యింది. 2023-24 ఇదే క్యూ4లో ఏకంగా రూ.1,508 కోట్ల రెవెన్యూ సాధించింది. 2024-25లో మొత్తంగా రూ.4,645 కోట్ల రెవెన్యూ నమోదు చేయగా.. ఇంతక్రితం ఏడాదిలో ఏకంగా రూ.5,126 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. క్రితం క్యూ4లో కంపెనీ అమ్మకాలు 51,375 యూనిట్లకు పరిమితమయ్యాయి. 2023-24 ఇదే త్రైమాసికంలో 1.15 లక్షల యూనిట్ల అమ్మకాలు చేసింది. ద్విచక్ర ఇవి అమ్మకాల్లో గతేడాది వరకు నెంబర్ వన్‌గా ఓలా ఎలక్ట్రిక్ ఇటీవల మార్కెట్ వాటాలో మూడో స్థానానికి పడిపోయింది. టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో ప్రథమ, ద్వితీయ స్థానాల్లోకి వచ్చాయి.

## నోట్ల ముద్రణకు ఆర్‌బీఐ

### ఏడాదిలో ఎంత ఖర్చు చేస్తుంది?




ఇక 50 పైసలు, ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, 20 రూపాయల నాణేలు చెలామణిలో ఉన్నాయి. నకిలీ నోట్లకు సంబంధించి 2024-25లో బ్యాంకింగ్ రంగంలో స్వాధీనం చేసుకున్న మొత్తం నకిలీ భారతీయ కరెన్సీ నోట్లలో.. ఆర్‌బిఐకి నోట్ల ముద్రణ ఖరీదైనదిగా మారుతోంది. ఒక సంవత్సరంలో ఖర్చు గణనీయంగా పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నోట్ల ముద్రణ వ్యయం వార్షిక ప్రాతిపదికన దాదాపు 25 శాతం పెరిగి రూ.6,372.8 కోట్లకు చేరుకోగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.5,101.4 కోట్లుగా ఉంది. గురువారం విడుదలైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25 వార్షిక నివేదిక ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చెలామణిలో ఉన్న బ్యాంకు నోట్ల విలువ, పరిమాణం వరుసగా ఆరు శాతం, 5.6 శాతం పెరిగాయి. నివేదిక ప్రకారం, 2024-25లో రూ. 500 బ్యాంకు నోట్ల వాటా 86 శాతంగా ఉంది. ఇది విలువ పరంగా స్వల్పంగా తగ్గింది. మొత్తం బ్యాంకు నోట్లలో పరిమాణం పరంగా చూస్తే, రూ.500 డినామినేషన్ నోట్లు అత్యధికంగా 40.9 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది. దీని తరువాత రూ.10 డినామినేషన్ నోట్ల వాటా 16.4 శాతంగా ఉంది. చెలామణిలో ఉన్న మొత్తం బ్యాంకు నోట్లలో తక్కువ విలువ కలిగిన బ్యాంకు నోట్ల (రూ. 10, రూ. 20, రూ. 50) వాటా 31.7 శాతం. 2000 రూపాయల నోట్లను చెలామణి నుండి ఉపసంహరించుకోవడం మే 2023లో ప్రారంభమైంది. ఇది గత ఆర్థిక సంవత్సరం కూడా కొనసాగింది. ప్రకటన సమయంలో చెలామణిలో ఉన్న రూ.3.56 లక్షల కోట్లలో 98.2 శాతం మార్చి 31, 2025 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. 2024-25లో చెలామణిలో ఉన్న నాణేల విలువ, పరిమాణం వరుసగా 9.6 శాతం. అలాగే 3.6 శాతం పెరిగాయి. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో చలామణిలో ఉన్న ఈ-రూపాయి విలువ 334 శాతం పెరిగింది. చెలామణిలో ఉన్న కరెన్సీలో నోట్లు, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలు, నాణేలు ఉన్నాయి. ప్రస్తుతం, రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.200, రూ.500, రూ.2000 విలువల నోట్లు చెలామణిలో ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఇకపై రూ.2, రూ.5, రూ.2000 డినామినేషన్ల బ్యాంకు నోట్లను ముద్రించడం లేదు.

## పోకర్ణ లాభంలో 280 శాతం వృద్ధి




మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో పోకర్ణ లిమిటెడ్ కన్సాలిడేటెడ్ ప్రాతిదికన రూ.262.67 కోట్ల ఆదాయంపై రూ.58.90 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.15.51 కోట్లు)తో లాభం ఏకంగా 279.77 శాతం వృద్ధి చెందగా ఆదాయం 62.50 శాతం పెరిగింది. మార్చితో ముగిసిన మొత్తం ఆర్థిక సంవత్సరానికి గాను రూ.930.13 కోట్ల మొత్తం రెవెన్యూపై రూ.187.54 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అనుబంధ సంస్థ పోకర్ణ ఇంజనీర్డ్ స్టోన్ సామర్థ్యాలను విస్తరించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థం నుంచి ఈ విభాగం నుంచి మంచి ఆదాయాలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు పోకర్ణ లిమిటెడ్ సీఎండీ గౌతమ్ చంద్ జైన్ తెలిపారు. అలాగే హైదరాబాద్, మేకగూడ ప్లాంట్‌లో మెషినరీ ఏర్పాటు డిసెంబరు నాటికి పూర్తి కావచ్చని కంపెనీ పేర్కొంది. 2026-27 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో ఇది కార్యకలాపాలు ప్రారంభించనుందని తెలిపింది.

# జాతీయం – అంతర్జాతీయం

## జూన్ 2న ఉక్రెయిన్‌తో తదుపరి

### దఫా చర్చలు ప్రతిపాదించిన రష్యా



ఉక్రెయిన్‌తో తదుపరి దఫా శాంతి చర్చలు జూన్ 2న ఇస్తాంబుల్‌లో జరుగుతాయని రష్యా ప్రతిపాదించింది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఒక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో తదుపరి చర్చలు వాటికన్ లేదా జెనీవా వేదికగా జరగవచ్చంటూ వార్తలు వెలువడిన నేపథ్యంలో గతంలో చర్చలు జరిగిన ఇస్తాంబుల్‌కే రష్యా ప్రాధాన్యతనిచ్చింది. ఈ సందర్భంగా పుతిన్ సహాయకులు వ్లాదిమిర్ మెదిన్‌స్కీ నేతృత్వంలో రష్యా ప్రతినిధి బృందం, సమస్య పరిష్కారానికి సంబంధించిన మెమోరాండంను ఉక్రెయిన్‌కు అందించడానికి సిద్ధంగా వున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఉద్రిక్తతలకు మూలాలను కనుగొని వాటిని పరిష్కరించుకోవడంపై తమ వైఖరిని వివరిస్తూ రష్యా ఈ మెమోరాండంను రూపొందించిందని లావ్‌రోవ్ తెలిపారు. ముందుగా అంగీకరించిన విధంగా రష్యా సకాలంలో సంబంధిత మెమోరాండాన్ని రూపొందించిందని, అందులో తమ వివరణ అంతా తెలియచేశామని చెప్పారు. ఇరు పక్షాలు వెయ్యి మంది యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకునేందుకు, కాల్పుల విరమణ కోసం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం సిద్ధం చేయడానికి అంగీకరించాయి.

## మరో వివాదానికి తెరలేపిన ట్రంప్..

ప్రతీకార సుంకాలతో చైనాపై యూఎస్ విరుచుకుపడిన విషయం తెలిసిందే. ట్రంప్ కక్షపూరితమైన చర్యలను గట్టిగానే వ్యతిరేకించిన బీజింగ్ ప్రభుత్వం..ముల్లును ముళ్లుతోనే తీయాలనే చందంగా.. యూఎస్ దిగుమతులపై అదే స్థాయిలో సుంకాలు విధించి..అమెరికా ప్రెసిడెంట్‌కు దిమ్మదిరిగే సమాధానం ఇచ్చింది. ఆ తర్వాత నాటకీయ పరిణామాల మధ్య రెండు దేశాలు ప్రతీకార సుంకాలపై ఓ అంగీకరానికి వచ్చాయి. దీంతో చైనా, అమెరికా మధ్య వైరం సమసిపోయింది అనుకునే లోపే తాజాగా మరో వివాదానికి ట్రంప్ ప్రభుత్వం తెరలేపింది.అమెరికాలో చైనా విద్యార్థుల వీసాలు రద్దు చేయడానికి ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఓ ప్రకటనలో వెల్లడించారు. మంత్రి మార్కో రూబియో తాజాగా ట్విట్టర్ వేదికగా..'అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయడానికి అమెరికా విదేశాంగ శాఖ 'హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖతో కలిసి పని చేస్తుంది. చైనా విద్యార్థుల వీసాలను రద్దు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తాం.వీరిలో చైనా కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్నవారు, కీలక రంగాలలో చదువుతున్నవారు కూడా ఉన్నారు. దీనికి సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. ఇక, అమెరికాలో భారత్, తర్వాత చైనా విద్యార్థులే ఎక్కువ



సంఖ్యలో ఉన్నారు. అంతర్జాతీయ విద్యార్థుల్లో చైనా విద్యార్థులే రెండో స్థానంలో కొనసాగుతున్నాయి. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను చైనా నుండి 2,70,000 మంది విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. తాజా ట్రంప్ నిర్ణయంతో ఆదేశ విద్యార్థులపై పెను ప్రభావం చూపనుంది.

## యూపీలో ఎన్‌కౌంటర్..

### బిష్ణోయ్ గ్యాంగ్ షార్ప్ షూటర్ మృతి

ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఓ కీలక వ్యక్తి మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. బిష్ణోయ్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్‌గా పేరొందిన నవీన్‌కుమార్ 20 కి పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు వెల్లడించారు. హాపుర్‌లో ఉత్తరప్రదేశ్ టాస్క్‌ఫోర్స్, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన నవీన్‌కుమార్ అక్కడికి వచ్చాడు. పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపి అడవుల్లోకి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా, అప్పటికే అతడు మరణించినట్టు డాక్టర్లు చెప్పారు. కుమార్ ఘజియాబాద్ జిల్లా లోని ప్రాంతానికి చెందినవాడు. లారెన్స్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్‌గా పేరొందాడు. ఆ గ్యాంగ్ సభ్యుల్లో ఒకరైన హాషీం బాబాతో కలిసి పనిచేస్తున్నాడు. ఢిల్లీ,యూపీల్లో హత్యాయత్నం , కిడ్నాప్ దోపిడీలతో సహా మొత్తం 20 కేసుల్లో కుమార్ నిందితుడు. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఇప్పటికే పలుమార్లు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమం లోనే ఆయన స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీని ఈ గ్యాంగ్ దారుణంగా హత్య చేసింది. దీంతో ఈ గ్యాంగ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోయింది. దీని నాయకుడైన లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం జైల్లో ఉన్నాడు.

## మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు



కూతురిపై తండ్రి అత్యాచారం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కింది కోర్టులో దోషిగా తేలిన అతడికి శిక్ష ఖరారైంది. తనకు విధించిన శిక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడంటూ వ్యాఖ్యానించింది. ' ఒక ఏడేళ్ల చిన్నారికి అతడు ఇలాంటి పరిస్థితి కల్పించాడు. ఎవరూ కూడా తమ కుమార్తెలపై ఇలాంటి దారుణానికి పాల్పడరు. ఆ బాలికకు కన్న తండ్రిపై తప్పుడు సాక్షాలు చెప్పించాల్సిన అవసరం ఏమిటి ? ఆమె ఎంతో బాధను అనుభవించినట్లు అర్థమవుతోంది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు. అతడికి బెయిల్ ఇవ్వకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. దోషిగా తేలిన అతడికి శిక్ష నుంచి మినహాయింపు ఎలా కల్పించాలి ' అని జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దోషి చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. కార్డియాలజిస్ట్ అయిన ఒక వ్యక్తి భార్యతో విడిపోయి వారణాసిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో తన ఏడేళ్ల కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి భార్యకు విషయం తెలియజేశాడు. కుమార్తెను తన వద్దకు తెచ్చుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.న 2018 నాటి ఈ సంఘటనలో నిందితుడిని న్యాయస్థానం దోషిగా తేల్చి శిక్ష విధించింది. దీనిపై సుప్రీంని ఆశ్రయించగా, అతడి పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

## ట్రక్కు నుంచి 4 టన్నుల పేలుడు పదార్థాలను

### దోపిడీ చేసిన మావోయిస్టులు

ఒడిశా లోని సుందర్‌గఢ్ జిల్లాలో ఒక ట్రక్కు నుంచి సుమారు నాలుగు టన్నుల పేలుడు పదార్థాలను సాయుధ మావోయిస్టులు దోచుకొన్న సంఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) బృందం గురువారం దర్యాప్తు ప్రారంభించింది. సుందర్‌గఢ్ జిల్లా లోని బంకో రాతిక్వారీ వద్దకు మంగళవారం 200 ప్యాకెట్ల జిలాటిన్ పేలుడు పదార్థం రవాణా అవుతుండగా మావోయిస్టులు అడ్డుకుని వాటిని దోపిడీ చేశారు. ఝూర?ండ్ లోని పశ్చిమ సింగ్భమ్ జిల్లా లోని సరండ అటవీ ప్రాంతానికి అతి చేరువగా ఉన్న ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. ఇది మావోయిస్టుల ప్రాంతం. మావోయిస్టులు తుపాకీ చూపించి డ్రైవర్‌ను బెదిరించి సమీపాన ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకుపోయారు. అక్కడ నాలుగు టన్నుల పేలుడు పదార్థాలను దోపిడీ చేశారు. గాలింపు చర్యల్లో ట్రక్కు దొరికినప్పటికీ, అందులో పేలుడు పదార్థాలు మాత్రం లేవు. హిందీ మాట్లాడే మావోయిస్టులు తనపై జాలితో విడిచిపెట్టారని డ్రైవర్ చెప్పాడు. ఎన్ఐఎకు చెందిన సీనియర్ అధికారులు డిఐజి, ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి, రూర్కెలాను సందర్శించారు. వీరికి ఒడిశా పోలీసులు సహాయం అందించారు. పొరుగున ఉన్న ఝూర?ండ్ నుంచి సుందర్‌గఢ్ లోకి మావోయిస్టులు ప్రవేశించి ఉంటారని డిఐజి బ్రిజేష్ రాయ్ చెప్పారు.

## ట్రంప్ ప్రభుత్వానికి మస్క్ గుడ్‌బై

ట్రంప్ ప్రభుత్వం నుంచి వైదొలగాలని టెస్లా సీఈఓ, వ్యాపారవేత్త ఎలన్ మస్క్ నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించేందుకు, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు మస్క్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే అవన్నీ విఫలమవడంతో చివరికి ప్రభుత్వం నుంచి నిష్క్రమించారు. మస్క్ నిర్ణయాన్ని శ్వేతసౌధం బుధవారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత ధృవీకరించింది. ప్రభుత్వ సమర్థతా విభాగంలో మస్క్‌ను ఓ ప్రత్యేక ఉద్యోగిగా ట్రంప్ నియమించుకున్నారు. అయితే ఆ పదవీకాలం ముగియడంతో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్రంప్‌కు మస్క్ కృతజ్ఞతలు తెలిపారు. తన నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు ట్రంప్‌తో మస్క్ ఎలాంటి అధికారిక చర్చ జరపలేదు. అయితే ఆయన నిష్క్రమణపై 'సీనియర్ సిబ్బంది స్థాయి'లో నిర్ణయం జరిగిందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపాయి. మస్క్ రాజీనామాకు దారితీసిన కారణాలు ఇంకా స్పష్టంగా తెలియనప్పటికీ ట్రంప్ ప్రతిపాదించిన మార్క్యూ పన్ను బిల్లును వ్యతిరేకి ంచిన మరునాడే ఆయన తన పదవికి గుడ్‌బై చెప్పారు. ఇది చాలా ఖరీదైన బిల్లు అని, అమెరికా డోగ్ సర్వీసులో తన పనిని దెబ్బతీస్తుందని మస్క్ విమర్శించారు.

## వెస్ట్‌బ్యాంక్‌లో 22 యూదు

ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 యూదు స్థావరాలను నిర్మిస్తామని ఇజ్రాయెల్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇప్పటికే నిర్మించిన స్థావరాలను కూడా చట్టబద్ధం చేస్తామని తెలిపింది. " ఈ నిర్ణయం ' యూదయ, సమారియా'పై మా పట్టును బలపరుస్తుంది" అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిలె కాట్జ్ పేర్కొన్నారు. వెస్ట్‌బ్యాంక్ మరోపేరును ప్రస్తావించారు. ''ఇజ్రాయిల్ భూమిలో మా చారిత్రక హక్కును నిలుపుకుంటుంది, పాలస్తీనా ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రతిస్పందనగా ఉంటుంది" అని అన్నారు. ఇది ఇజ్రాయిల్‌కు ప్రమాదం కలిగించే పాలస్తీనా రాజ్య స్థాపనను నిరోధించే వ్యూహాత్మక చర్య అని కూడా అన్నారు. ఇజ్రాయిల్ ఇప్పటికే ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 100కిపైగా స్థావరాలను నిర్మించింది. వీటిలో సుమారు 5,00,000 మంది నివసిస్తున్నారు. కొండ శిఖరంపై చిన్న పాటి స్థావరాల నుండి అపార్ట్‌మెంట్ బ్లాకులు, షాపింగ్ మాల్స్, ఫ్యాక్టరీలు మరియు పబ్లిక్ పార్క్‌లతో పూర్తిగా అభివృద్ధి చెందిన కమ్యూనిటీల వరకు ఉన్నాయి. వెస్ట్‌బ్యాంక్‌లో 30 లక్షల మంది పాలస్తీనియన్లు నివసిస్తున్నారు. వారు ఇజ్రాయిల్ సైనిక పాలనలో ఉండగా, పాశ్చాత్య దేశాల మద్దతుగల పాలస్తీనియన్ అథారిటీ జనాభా కేంద్రాలను నిర్వహిస్తుంది. ఇక్కడి స్థిరనివాసులకు ఇజ్రాయిల్ పౌరసత్వం ఉంది. ఇజ్రాయిల్ ఇటీవల స్థిరనివాస నిర్మాణాలను వేగవంతం చేసింది.

## సంతకాలు సరే.. ఆయుధాలు రావు

న్యూఢిల్లీ: రక్షణ రంగం లోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ, డెలివరీలు మాత్రం మొదలు కావని వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌స మక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. " చాలా సా ర్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి. కానీ సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలం లో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గు ర్తుకు రావడం లేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే 1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే 2 ఫోటోటైప్ కూడా అందుబాటు లోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటివరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు, పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవస రం.మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే దాని ని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కో సం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చే స్తోంది. మనం ఈరోజు సంసిద్ధంగా ఉంటేనే, భవిష్యత్తుకు సన్నద్ధం కాగలం. రానున్న




పదేళ్లలో మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకుంటేనే యుద్ధాలు గెలుస్తాం" అని పేర్కొన్నారు

## మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్



మావోయిస్టు అగ్రనేత హిడ్మా పేరుతో ఉన్న మ రో మావోయిస్టు నేత హిడ్మాను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. ఆయ న ఒరి స్సా లోని కోరాపుట్‌లో ఉండగా అరెస్టు చేశారు. అరెస్టయిన హిడ్మా నుంచి ఒక ఎకె-47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, క త్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జ రిగిన ఒక ప్రత్యే క ఆపరేషన్‌లో హార్డ్‌కోర్ మావోయిస్ట్ హిడ్మా అలియాస్ మో హన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌వర్మ వె ల్లడించారు. బైపారీ గుడా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెటగుడా గ్రామం సమీపంలోని దట్టమైన అ డవిలో హిడ్మాను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పెటగుడా సమీపంలోని అ డవిలో సి పిఐ(మావోయిస్ట్) క్యాడర్‌ల కదలికల గురించి ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా, కోరాపుట్ జిల్లా పోలీసులు, జిల్లా స్వచ్ఛంద బలగం (డివి ఎఫ్) సంయుక్తంగా ఒక ప్రత్యేక ఆపరేషన్ ను ప్రారంభించాయి. ఈ ఆ పరేష న్‌లో డివిఎఫ్ బృందం ఒక కొండపై మావోయిస్టుల బృందం క్యాంప్‌లో ఉన్నట్లు గుర్తించిందన్నారు. మావోయిస్టులు డివిఎఫ్ బృందంపై కాల్పులు జ రపడంతో, స్వీయ రక్షణ కోసం పోలీసులు కాల్పుల జరిపారన్నారు. ఈ సం దర్భంలో మావోయిస్టులు అడవిలోకి పారిపోయారని తెలిపారు, కానీ హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునే ప్రయత్నంలో పట్టుబడ్డాడన్నారు. హిడ్మా ఒడిశాతో సహా ఈ ప్రాంతంలో ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని పోలీసులు వెల్లడించారు. అతను ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఎపి సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్ట్ కార్యకలాపాలకు కీలక వ్యక్తిగా ఉ న్నాడు. ఈ అరె స్టు లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం నిర్మూలనలో ఒక ప్రధాన విజయంగా భావిస్తు న్నారు. తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జ రిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది.

## కొలంబియా ప్రభుత్వతీరుపై

### శశిథరూర్ అసంతృప్తి



కొలంబియా ప్రభుత్వతీరుపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. పాక్ పై దౌత్య యుద్ధానికి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పలు దశాబ్దాలుగా పాక్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సింధు జలాల ఆదేశానికి నిలిపివేయడం సరైన నిర్ణయమని కొనియాడారు

# చక్కని ఆరోగ్యం

## జీలకర్ర ద్రావణాన్ని మూడు నెలలు తీసుకుంటే మీ రూపు రేఖలే మారుతాయి



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఎప్పుడూ నీరసం, కాళ్ళ నొప్పులు, పైత్యంతో బాధపడేవారు జీలకర్రనుగానీ, ధనియాలు, జీలకర్ర మిశ్రమంగానీ తీసుకొంటే ఫలితం కనిపిస్తుంది. జీలకర్రతో లాభాలు. జీలకర్రతో ప్రయోజనాలు.జీలకర్ర ప్రతి ఇంట్లో పోపుల డబ్బాలో ఉండే ఆరోగ్య ప్రదాయని. దీనిని మనం కూరల్లో వాడుతూనే ఉంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. జీలకర్ర రెండు రకాల్లో దొరుకుతుంది. నల్ల జీలకర్ర, తెల్ల జీలకర్ర. రెండింటితో అనేక ఔషధ గుణాలున్నాయంటున్నారు నిపుణులు.జీలకర్ర ప్రధానాహారంగా కాకపోయినా... ఆహారానికి మంచి రుచి, సువాసన (ఫ్లేవర్) రావడానికి ఉపయోగపడే దినుసు. దీనిలో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నెన్నో. వాటిలో కొన్ని... తాలింపులో జీలకర్ర పడగానే ఒక మంచి సువాసనతో మనకు ఆహ్లాదం చేకూరుతుంది.జీలకర్ర కషాయంతో తామర, తెల్లమచ్చలు తగ్గుతాయి. చర్మ వ్యాధులున్నా తగ్గు ముఖం పడతాయి.

ఇంగువ, జీలకర్ర, సైంధవ లవణాల్ని సమపాళ్లలో తీసుకుని, పొడిచేసి, మజ్జిగలో కలుపుకుని తాగాలి. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గుతుంది. నులి పురుగుల సమస్య పోతుంది.గుండెనొప్పి రాదుజీలకర్ర కషాయంగా రోజూ తాగుతూ ఉంటే గుండెనొప్పి రాదంటున్నారు నిపుణులు. అలాగే అధిక రక్తపోటు, మధుమేహం అదుపులో ఉంటాయి. జీలకర్ర కషాయాన్ని తాగడం వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కొంచెం జీలకర్ర తీసుకుని నేతిలో దోరగా వేయించాలి. అనంతరం దాన్ని పొడి చేసి, సైంధవ లవణం / ఉప్పు కలిపి రోజుకు రెండుపూటలా తీసుకుంటే గర్భాశయ బాధలు తగ్గుతాయి. ఈ పొడిని అన్నంలో / మజ్జిగలో కలిపి తీసుకోవచ్చు.కాళ్ళ నొప్పులు, పైత్యంతో బాధపడేవారుఎప్పుడూ నీరసం, కాళ్ళ నొప్పులు, పైత్యంతో బాధపడేవారు జీలకర్రనుగానీ, ధనియాలు, జీలకర్ర మిశ్రమంగానీ తీసుకొంటే ఫలితం కనిపిస్తుంది. ధనియాలు, జీలకర్ర సమపాళ్ళలో తీసుకొని వాటిని విడివిడిగా వేయించి, పొడి చేసుకోవాలి. అందులో తగినంత సైంధవ లవణం / ఉప్పును కలిపి, అన్నంలో / మజ్జిగలో కలిపి తీసుకుంటే పేగులు శుభ్రపడతాయి. రోగనిరోధక శక్తీ పెరుగుతుంది.తలతిప్పడం నుంచి ఉపశమనంజీలకర్రను నిమ్మరసంతో కలిపి రెండపూటలా తీసుకుంటే తలతిప్పడం, వేడి తదితర అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీలకర్రలో ఉండే క్యుమినాల్డిహైడ్ అనే రసాయనమే దీనికి కారణం. ఇది మన లాలాజల గ్రంథులను ఉత్తేజపరచి ఆకలిని పెంచుతుంది.జీర్ణక్రియ బాగా జరిగేలా చూస్తుందిపైన పేర్కొన్న ప్రక్రియ జరగగానే జీలకర్ర ఉండే థైమాల్ అనే మరో రసాయనం జీర్ణప్రక్రియకు అవసరమైన బైల్, ఇతర జఠరరసాలు ఊరేలా చేస్తుంది. జీర్ణక్రియ బాగా జరిగేలా చూస్తుంది. అందుకే ఆకలి లేనివారు, అరుగుదల సమస్యలు ఉన్నవారు జీలకర్ర వాడితే ప్రయోజనం ఉంటుంది. జీలకర్ర గ్యాస్ట్రబుల్‌ను తగ్గిస్తుంది. త్రేన్పులు ఎక్కువగా వస్తున్నప్పుడు మనం తీసుకునే ఆహారాల్లో జీలకర్రను వాడితే గ్యాస్ సమస్య తగ్గుతుంది.ఐరన్ ఎక్కువగా ఉంటుందిజీలకర్రలో ఐరన్ పాళ్లు ఎక్కువ. అందుకే రుతు సమయంలో అధిక రుతుస్రావం అయ్యే మహిళలు జీలకర్ర వాడితే వారు కోల్పోయే ఐరన్ తిరిగి భర్తీ అవుతుంది. అలాగే ఎదిగే పిల్లలకూ ఐరన్ ఎక్కువగా అవసరం కాబట్టి వారు వాడటం కూడా అవసరం. రక్తంలో కొలెస్ట్రాల్‌ను, ట్రైగ్లిజరైడ్స్‌ను జీలకర్ర తగ్గిస్తుందని ఒక అధ్యయనంలో తేలింది.చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవొచ్చుజీలకర్ర నీటితో కేవలం 15 రోజుల్లో శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. రోజూ పరగడుపున ఈ నీటిని తీసుకుంటే చెడు కొవ్వుని తగ్గించుకోవడంతోపాటు ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఒక ఓ రీసెర్చ్ వెల్లడించింది. జీరా వాటర్ మలబద్ధకాన్ని దూరం చేసి, జీర్ణక్రియను మెరుగు పరుస్తుందనీ.. జీవ క్రియ రేటుని పెంచుతుందని తెలిపింది.ఇలా తయారీ చేయాలిఒక గ్లాసు మంచి నీటిలో టేబుల్ స్పూన్ జీలకర్రను రాత్రి మొత్తం నానబెడితే చాలు. నీరంతా జీరా గింజల్లోకి చేరడంతో వాటిలో ఉండే పోషకాలు నీటిలోకి చేరతాయి. అంతే జీరా వాటర్ రెడీ. పసుపు రంగులోకి మారిన ఆ ద్రావణంలో కేవలం 7 కాలరీలు మాత్రమే ఉండడం విశేషం. బరువు తగ్గాలనుకున్న వారికి ఇది మంచి సాఫ్ట్ డ్రింక్‌గా పనిచేస్తుందనేది పరిశోధనల సారాంశం.జీరా ద్రావణం తాగితే...చెడు కొవ్వు మైనస్, మంచి కొవ్వు ప్లస్ సరైన ఆహార నియమాలు పాటించకపోవడం, వ్యాయామం చేయకపోవడంతో జీవక్రియ మందగిస్తుంది. శరీరంలోని చక్కెరలు, కొవ్వులు ఖర్చు కావు. దాంతో శరీరంలో అధికంగా కొవ్వు పేరకుపోయే ప్రమాదం ఉంది. జీరా ద్రావణాన్ని రోజూ తీసుకోవడం వల్ల అందులో విరివిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ఆక్సిజన్ రాడికల్స్‌ను తొలగిస్తాయని తెలిసింది. తద్వారా జీవక్రియ మెరుగు పడి బరువు తగ్గడం తేలికవుతుందని రీసెర్జి అధికారులు అంటున్నారు. ఇది ఒంట్లోని చెడు కొవ్వుని తొలగించడంతో గుండె జబ్బుల బారిన అవకాశాన్ని తగ్గిస్తుంది. ఇంకా శరీరానికి అవసరమైన మంచి కొవ్వుని వృద్ధి చేస్తుంది.

## పుట్టగొడుగులను తింటే నిత్య యవ్వనంగా ఉండొచ్చు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఆరోగ్య పరిరక్షణలో పుట్టగొడుగులు (మష్రూమ్స్) ఎంతగానో ఉపయోగపడతాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఇవి వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తాయన్న సంగతి మాత్రం మనలో చాలామందికి తెలియదు. పుట్టగొడుగులు.ఆరోగ్య పరిరక్షణలో పుట్టగొడుగులు (మష్రూమ్స్) ఎంతగానో ఉపయోగపడతాయన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే... ఇవి వృద్ధాప్యాన్ని కూడా దూరం చేస్తాయన్న సంగతి మాత్రం మనలో చాలామందికి తెలియదు. నిత్యం యవ్వనంగా ఉండాలంటే మీరు పుట్టగొడుగులు తినాలి. పుట్టగొడుగుల్లో అధికంగా ఉండే ఎర్గోథియోనిన్, గ్లుటాథియోన్ః అనే యాంటీ ఆక్సిడెంట్లు ఇందుకు ప్రధానం కారణం. ఇతర ఉడికించిన కూరగాయల మాదిరిగా పుట్టగొడుగులను ఉడికించినప్పటికీ... వాటిల్లోని యాంటీ ఆక్సిడెంట్ల శాతం ఏమాత్రం మారదు.హానికారక ఫ్రీరాడికల్స్మనం తీసుకున్న ఆహారం ఆక్సీకరణకు గురైనప్పుడు హానికారక ఫ్రీరాడికల్స్ శరీరంలోకి విడుదలవుతాయి. ఇవి శరీర కణాలను దెబ్బతీస్తాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె సంబంధ సమస్యలు, అల్జీమర్స్ వంటి వ్యాధులు సంభవిస్తాయి. చివరకు డీఎన్ఏపై కూడా ఇవి ప్రభావం చూపి, వృద్ధాప్యానికి కారణమవుతున్నాయి. అయితే పుట్టగొడుగుల్లో అధికంగా ఉండే ఎర్గోథియోనిన్, గ్లుటాథియోన్ యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫ్రీరాడికల్స్ ఎక్కువ విడుదల కాకుండా చేస్తాయి.ఆరోగ్యానికి ఎంతో మంచిదివేసవికాలంలో పుట్టగొడుగులను తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

అంతేకాదు వీటిని తినడం వల్ల చర్మ సౌందర్యం ఇనుమడిస్తుంది. చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. వీటిల్లో బలవర్ధక విటమిన్లకు కొరతే లేదు. ఈ సీజన్లలో బాగా దొరికే పుట్టగొడుగుల వల్ల ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. అవేమిటంటే ...మొటిమలు, ఎలర్జీలు దరి చేరవుపుట్టగొడుగుల్లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.ఇందులో డి-విటమిన్ బాగా ఉండడం వల్ల చర్మంపై మొటిమలు, ఎలర్జీలు దరి చేరవు. ముఖానికి రాసుకునే సీరమ్స్‌లో పుట్టగొడుగుల నుంచి తీసిన పదార్థాలు ఉంటాయి.యాంగ్జయిటీలను తగ్గిస్తుందిబి1, బి2, బి3, బి5, బి9లు వీటిల్లో ఉన్నాయి. ఇందులోని విటమిన్-బి ప్రధానంగా ఒత్తిడి, యాంగ్జయిటీలను తగ్గిస్తుంది.ఎలర్జీలు, ఆర్థరైటిస్ వంటి జబ్బుల నివారణలో శక్తివంతంగా పనిచేస్తాయి. ఇవి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్ గుణాన్ని కలిగివుంటాయి.చర్మం ఎంతో మృదువుగా ఉంటుందిపుట్టగొడుగుల్లో చర్మానికి కావలసిన హైడ్రైటింగ్ గుణాలున్నాయి. అందువల్ల చర్మం ఎంతో మృదువుగా ఉంటుంది. పుట్టగొడుగులు తీసుకోవడంవల్ల వయసు కనపడదు. ముఖ్యంగా చర్మం కాంతి విహీనం కాదు. స్కిన్‌టోన్ దెబ్బతినదు. వయసు మీదపడ్డం వల్ల తలెత్తే మచ్చలను కూడా ఇవి నివారిస్తాయి. పుట్టగొడుగుల్లో విటమిన్-డితో పాటు యాంటి-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.కార్బోహైడ్రేట్లు చాలా తక్కువకాబట్టి వాతావరణ కాలుష్యం వల్ల చర్మంపై తలెత్తే ముడతలు, ఎగ్జిమా వంటి సమస్యలను తగ్గిస్తాయి. యాంటి-ఇన్‌ఫ్లమేటరీ, యాంటి-ఆక్సిడెంట్ల సుగుణాలు వీటిల్లో బాగా ఉన్నాయి. వీటిల్లో ఫ్యాట్, కొలెస్ట్రాల్, కార్బోహైడ్రేట్లు చాలా తక్కువ. వీటిల్లోని పీచుపదార్థాలు, ఎంజైములు కొలెస్ట్రాల్ ప్రమాణాన్ని తగ్గిస్తాయి. ఇవి రక్తహీనతను కూడా తగ్గిస్తాయి.కాన్సర్లను అరికడతాయిరొమ్ము, ప్రొస్టేట్ కాన్సర్లను అరికట్టడంలో శక్తివంతంగా పనిచేస్తాయి. మధుమేహవ్యాధిగ్రస్థులకు లైట్ డైట్ ఇవి.

పుట్టగొడుగుల్లో కాల్షియం శాతం అధికం. అందుకే వీటిని తరచూ తినడం వల్ల ఆస్టియోపొరాసిస్ తలెత్తదు. రోగనిరోధక శక్తిని ఇవి పెంపొందిస్తాయి. పుట్టగొడుగుల్లో సహజసిద్ధమైన యాంటిబయోటిక్స్ ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి.పొటాషియం ఎక్కువపుట్టగొడుగుల్లో పొటాషియం ఎక్కువ ఉంటుంది. ఇది రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గిస్తుంది. పొటాషియం మెదడు పని తీరును మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తి వృద్ధిచెందుతుంది. ఐరన్ ప్రమాణాలు కూడా వీటిల్లో బాగా ఉన్నాయి. శరీర బరువును తగ్గించడంలో కూడా ఇవి బాగా పనిచేస్తాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి ఇవి ఎంతగానో సహకరిస్తాయి.

## లవంగాలతో నరాల బలహీనత పోతుంది.. ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): లవంగాలను నిత్యం మనం వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటలకు మంచి వాసన మాత్రమే కాదు, చక్కని రుచి కూడా వస్తుంది. ఎక్కువగా నాన్ వెజ్ వంటల్లో లవంగాలను వాడుతారు.

లవంగాలను నిత్యం మనం వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటలకు మంచి వాసన మాత్రమే కాదు, చక్కని రుచి కూడా వస్తుంది. ఎక్కువగా నాన్ వెజ్ వంటల్లో లవంగాలను వాడుతారు. అయితే లవంగాలతో చేసే టీ గురించి మీరెప్పుడైనా విన్నారా..? దాన్ని ఎలా తయారు చేసుకోవాలో, దాన్ని తాగడం వల్ల మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.కావాల్సినవి : లవంగాలు - 1 టీ స్పూన్, నీళ్ళు - ఒక గ్లాసు, తేనె - 1 టీ స్పూన్. తయారు చేసే విధానం : ఒక పాత్ర తీసుకుని అందులో ఒక గ్లాస్ నీళ్ళు పోసి మరిగించాలి. తర్వాత లవంగాల పొడి వేసి 10 నిముషాలు బాగా మరిగించాలి. స్ట్రాంగ్ గా ఉండాలని కోరుకునే వారు 20 నిముషాలు ఉడికించుకోవాలి. తర్వాత స్టౌ ఆఫ్ చేసి, వడగట్టి , అందులో రుచికి సరిపడా తేనె మిక్స్ చేసి తాగితే సరిపోతుంది. ఇంకా ఇతర ఫ్లేవర్ కావాలని కోరుకునే వారు పుదీనా, తులసి వంటి ఆకులను లవంగం పొడి ఉడికించేటప్పుడు వేసుకోవచ్చు. దీంతో చక్కటి రుచితో పాటు కాస్త ఘాటుగా కూడా ఉండే లవంగం టీ తయారవుతుంది. దీన్ని తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.దంతాల నొప్పి తగ్గుతుందిలవంగం టీని తాగితే దంతాలు, చిగుళ్ల నొప్పి తగ్గుతుంది. నోట్లో ఉండే బాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. లవంగం టీని రోజుకు 3 పూటలా తాగితే జ్వరం తగ్గుతుంది.వెంటనే ఉపశమనంఫ్లూ, జలుబు, దగ్గుల నుంచి వెంటనే ఉపశమనం కావాలంటే లవంగం టీని తాగవచ్చు. దీని వల్ల శరీర రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. సైనస్ ఉన్న వారు ఈ టీని తాగితే ఉపశమనం లభిస్తుంది.జీర్ణ సమస్యలు




మాయంజీర్ణ సమస్యలు మాయమవుతాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ వంటివి పోతాయి. రక్త సరఫరా మెరుగుపడుతుంది. కడుపు నొప్పి తగ్గుతుంది.నొప్పులు మాయంలవంగం టీని చల్లార్చి ఫ్రిజ్‌లో ఉండే ఐస్ ట్రేలలో పోయాలి. కొంత సేపటికి క్యూబ్స్ తయారవుతాయి. వీటిని శరీరంలో నొప్పులు ఉన్న చోట మర్దనా చేసినట్టు రాస్తే వెంటనే నొప్పులు తగ్గుతాయి. కీళ్లనొప్పులు, కండరాలు వాపు, నొప్పి తగ్గుతాయి.దురదలు తగ్గుతాయిలవంగం టీని చల్లార్చి చర్మంపై రాసుకుంటే దురదలు తగ్గుతాయి. చర్మం మృదువుగా మారుతుంది. చర్మంపై ఉండే బాక్టీరియా, వైరస్‌లు పోతాయి. చర్మానికి రక్షణ లభిస్తుంది.దగ్గుకు మంచి మందుదగ్గుకు సహజమైనా మందు లవంగం .దగ్గుకు , శ్వాస సంబంధింత సమస్యలకు కూడా లవంగం చాలావరకు పని చేస్తుంది. లవంగం మన తినే ఆహారం లో తీసుకుంటే మంచిది. వాంతులు ,కడుపు లో వికారంగా ఉన్నప్పుడు లవంగాల నూనె ను తీసుకోవడం వల్ల ఉపశమనం ఉంటుంది.

జలుబుకు ఉపశమనంతేనె ,కొన్ని లవంగాల నూనె ను గోరు వెచ్చని నీటిలో కలిపి రోజుకు మూడు సార్లు తాగితే జలుబు నుండి ఉపశమనం పొందవచ్చు. లవంగాలు ఏ వంటకంలోనైన వేసుకోవచ్చు . వంటకాలకు మంచి సువాసన రుచినీ కూడా ఇస్తుంది. వాతావరణం మార్పు వల్ల వచ్చే రుగ్మతలకు లవంగం మంచి మందులా పని చేస్తుంది.నరాలకు శక్తితులసి, పుదీనా ,లవంగాలు ,యాలకుల మిశ్రమం టీ లా చేసుకుని తాగితే నరాలకు శక్తి లభించి మానసిక ఒత్తిడి తగ్గుతుంది . లవంగాలను పొడి చేసి నీళ్ళలో తడిపి ఈ ముద్దను ముక్కు దగ్గర పెట్టుకుంటే సైనస్ తగ్గి ఉపశమనం కలుగుతుంది.

## గుండె ఆరోగ్యానికి గుడ్లు హానికరమా

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): గుడ్లు సాధారణంగా రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అందువల్ల, ఒక మనిషి తన డైట్లో అవసరమైన గుడ్లను కంటే ఎక్కువ గుడ్లను వినియోగించడం వల్ల గుండె జబ్బులకు దారితీసే ప్రమాదముంది.గుడ్లు అధిక కేలరీలు కలిగి ఉంటాయి, కాబట్టి వీటిని మీరు అధికంగా తినడం వలన, ఆ వ్యక్తి బరువు పెరగడానికి దారితీయవచ్చు. ఎక్కువ గుడ్లను తినడం ద్వారా ఒక వ్యక్తి అధిక బరువును పొందుతాడు.అందువల్ల, శరీరానికి అవసరమైన శక్తిని, కొలెస్ట్రాల్ను ఒ క్రొవ్వు పదార్థాలను గరిష్ట స్థాయిలో గుడ్లు అందజేయగలవు. అలా ఇవి గుండె జబ్బుల విషయంలో సంపూర్ణ బాధ్యతను వహిస్తాయి.1. గుడ్లు వల్ల కలిగే లాభనష్టాలు :ఒక పూర్తి గుడ్డులో 210 ఎణ కొలెస్ట్రాల్ ఉంటుంది, అంటే ఇది ఒక వ్యక్తికి రోజులో అవసరమైన కొలెస్ట్రాల్ కంటే 2 రెట్ల కొలస్ట్రాల్ను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఒక గుడ్డు కూడా దాదాపు 5 గ్రాముల కొవ్వును కలిగి ఉంటుంది, ఇందులో 1.6 గ్రాముల సంతృప్త కొవ్వును కలిగి ఉంటుంది. దాదాపు అన్ని గుడ్డు పచ్చసొనలో కొలస్ట్రాలు ఒ సంతృప్త కొవ్వులు కనిపిస్తాయి. ఒక గుడ్డు తెల్లసొనలో 0.06 గ్రాముల కొవ్వు మాత్రమే ఉంటుంది, వీటిలో కొలెస్ట్రాల్ ఒ సంతృప్త కొవ్వు మాత్రం ఉండదు.గుడ్డు పచ్చసొనలో సంతృప్త కొవ్వు ఒ కొలెస్ట్రాల్తో పాటు, 100-200 ఎణ పచ్చసొనలో గుండె ఆరోగ్యాన్ని కాపాడే ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు కూడా కలిగి ఉంటాయి. గుడ్డు తెల్లసొనలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలను మాత్రం కలిగి లేదు. కాబట్టి, అధిక మొత్తంలో గుడ్లను తినడం వల్ల మానవ హృదయానికి అనారోగ్యకరమైన సంకేతముగా ఉంటుంది, కాబట్టి గుడ్లను తక్కువగా వినియోగించడం వల్లే మనకు ఎక్కువగా ప్రయోజనకరంగా ఉంటుంది.గుడ్లు కొలెస్ట్రాల్ను కలిగి ఉన్నప్పటికీ, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రోజుకు ఒక గుడ్డును వినియోగించడం వల్ల హృదయ రుగ్మతలకు లొంగిపోదని పలు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ మధుమేహ బాధితులు రోజుకు ఒక గుడ్డు వినియోగాన్ని అనుకుంటే చాలా మంచిది, లేదంటే వారు గుండెజబ్బుల బారిన పడతారు. మధుమేహ రోగులు గుండెజబ్బులను నివారించడానికి వారంలో మూడు గుడ్లను మాత్రమే తినడం మంచిది.ఆరోగ్యవంతమైన వ్యక్తులు ఒక రోజులో ఒకసారి (లేదా) వారంలో కొన్ని సార్లు గుడ్డును తినడం చాలా మంచిది. గుడ్డు తినేటప్పుడు కొలెస్ట్రాల్ ఒ కొవ్వులను కలిగివున్న నెయ్యి, వెన్న, ఎర్రని మాంసం, బంగాళాదుంపలు, సాసేజ్ల వంటి ఇతర ఆహారాల వినియోగాన్ని తప్పక తగ్గించాలి.మధుమేహం, గుండె జబ్బులతో బాధపడుతున్న వారు గుడ్డు పచ్చసొన వినియోగమును వారానికి 3 (లేదా) అంతకంటే తక్కువగా ఉండటమే వారి ఆరోగ్యానికి మంచిదని పరిశోధకులు గుర్తించారు. గుడ్డు వినియోగాన్ని (లేదా) గుడ్డు పచ్చసొన వినియోగాన్ని మానుకున్న వారు, గుడ్డు తెల్లసొన వినియోగాన్ని ప్రయత్నించవచ్చు. ఒక పూర్తి గుడ్డుకు, 3 గుడ్ల తెల్లసొనను కలిపి తయారుచేసిన ఆమ్లెట్ను తినవచ్చు. ఎందుకంటే, గుడ్డు తెల్లసొనతో తయారు చేసినందువల్ల వాటిలో కొలస్ట్రాల్ స్థాయిలు తక్కువగా ఉంటాయి.ఈ విధంగా గుడ్డు తెల్లసొన కంటే, పచ్చసొన ఆరోగ్యానికి మరింత హానికరమని చాలా పరిశోధనల ద్వారా బయటపడిన వాస్తవం, కాబట్టి రోజువారీగా వినియోగించే గుడ్ల సంఖ్యను పరిమితి చేయడం చాలా మంచిది. గుండె సమస్యలు, మధుమేహం ఒ అధిక రక్తపోటు గలవారు గుడ్డు పచ్చసొనను తినడాన్ని వైద్యులు నిషేధించారు. అయినప్పటికీ, అనేక సందర్భాల్లో డాక్టర్లు, గ్రుడ్డులోని పచ్చసొన పక్కన పెట్టి, తెల్లగా గుడ్డు భాగాన్ని తినడానికి రోగులకు అనుమతిస్తారు.3. గుడ్లు, శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలకు ముప్పుగా మారుతోంది :పరిశోధకులు - ప్రతివాదకుల మధ్య జరిగే వాదనల ప్రకారం, గుడ్లలో ఉండే పోషకాలు చెడ్డవని వారంతా ప్రచారం చేస్తున్నారు ఎందుకంటే గుడ్లు అధిక కొలెస్ట్రాలను కలిగి ఉండటమే అందుకు కారణం. కొలెస్ట్రాల్ అనేది కొవ్వు పదార్థం, ఇది సహజంగా రక్తంలోకి చేరుతుంది. మనం ఆరోగ్యంగా ఉండటానికి కొంత మోతాదులో కొలెస్ట్రాలు అవసరమవుతుంది. ఉదాహరణకు:- కొలెస్ట్రాల్ అనేది శరీరకణాలను రక్షించే గోడల నిర్మాణానికి బాధ్యత వహిస్తుంది. ఒక వ్యక్తి రక్తంలో ఎక్కువ మోతాదులో కొలెస్ట్రాల్



ఉన్నట్లయితే, రక్తము గట్టి పడుతుంది. అందువల్ల మీ గుండె రక్తమును శరీర భాగాలకు సరఫరా చేయటం కష్టతరమవుతుంది. ఈ కారణం చేత మీరు అధిక రక్తపోటును (లేదా) గుండె జబ్బులను ఎదుర్కోవచ్చు.చివరిగా మేము చెప్పదలచుకున్న వాస్తవము ఏమిటంటే, గుడ్లు వినియోగం వల్ల ప్రయోజనాలనే కాక, దుష్ఫలితాలను కూడా పొందగలరని తెలియజేస్తున్నాం. ఒక వ్యక్తి తన ఆహారంలో గుడ్ల ప్రయోజనాన్ని పట్టించుకోకపోతే, ఆ వ్యక్తి ఎముకల నిర్మాణానికి అవసరమైన ప్రొటీన్ మూలాన్ని కోల్పోతాడు.ఏదేమైనప్పటికీ, గుడ్లలో ఎక్కువగా కొలెస్ట్రాలు ఉంటాయి. ఇవి మీ ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసే కొవ్వులను ఎక్కువగా కలిగి ఉన్నందున - గుండెజబ్బులు వచ్చే ఆస్కారం కూడా ఎక్కువగా ఉంటుంది. మీ డైట్కు సంబంధించిన మార్పులను చేసే ముందు తప్పనిసరిగా డాక్టర్ల సలహాలు తీసుకుని, రోజుకి ఎంత మోతాదులో గుడ్లను వినియోగించాలో అన్న విషయాన్ని చూసుకోండి.

## మట్టి కుండలోని నీళ్లు తాగడమే ఉత్తమం



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మట్టి కుండలో నీరు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. కుండకు ఉండే సహజ లక్షణాల కారణంగా ఆ నీటిలో ఉండే మలినాలను కుండ పీల్చుకుంటుంది. కుండలో ఉండే ఔషధ గుణాలు నీటిలో కలుస్తాయి. మట్టి కుండలో పోసిన నీటిని తాగితే శరీరంలో ఆమ్లత్వ ప్రభావం తగ్గుతుంది. మట్టి కుండలో పోసిన నీటిని తాగడం వల్ల శరీర జీవక్రియలు సక్రమంగా జరుగుతాయి. వడ దెబ్బ తగిలిన వారికి మట్టికుండలో ఉంచిన నీటిని ఇస్తే వారు త్వరగా కోలుకుంటారు. అలాగే సాధారణ వ్యక్తులు కూడా మట్టికుండలో ఉంచిన నీటితో ముఖం కడుక్కుంటే శరీరానికి ఆహ్లాదం లభిస్తుంది.

## హైబీపీ తగ్గాలంటే ఇవి తినాలి...

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలతోనే హైబీపీని కంట్రోల్ చేయవచ్చు. నిత్యం వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటే తద్వారా బీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. టమాటాల్లో లైకోపిన్ బీపీని తగ్గిస్తాయి. బీట్‌రూట్, ముల్లంగిలను తరచూ ఆహారంలో భాగంగా తింటుంటే బీపీ సమస్య నుంచి ఇట్టే బయట పడవచ్చు. బీపీ తగ్గాలంటే శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండాలి. అందుకని నిత్యం తప్పకుండా 8 నుంచి 10 గ్లాసుల నీరు కచ్చితంగా తాగాల్సిందే. అరటి పండ్లను తరచూ తింటుంటే బీపీ సమస్య బాధించదు. డార్క్ చాక్లెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీని గణనీయంగా తగ్గించి వేస్తాయి.

# సినిమా



## నార్త్ అబ్బాయి, సౌత్ అమ్మాయి ప్రేమ..

### ఇంట్రెస్టింగ్‌గా జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' టీజర్

బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని తుషార్ జలోటా ('దాస్వి' ఫేమ్) దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నార్త్ ఇండియాకు చెందిన 'పరం' (సిద్ధార్థ్ మల్హోత్రా), సౌత్ ఇండియాకు చెందిన 'సుందరి' (జాన్వీ కపూర్) మధ్య ప్రేమకథగా సాగనుంది. వీరిద్దరి మధ్య సాంస్కృతిక భేదాలు, హాస్యభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రంలో రాజీవ్ ఖండేల్వాల్, ఆకాష్ దహియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పరమ్ సుందరి' చిత్రం జూలై 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ టీజర్‌లో కేరళలోని అందమైన బ్యాక్‌వాటర్స్, హౌస్‌బోట్‌ల నేపథ్యం అద్భుతంగా ఉంది. సిద్ధార్థ్, జాన్వీ ఒక బైక్‌పై రొమాన్స్ చేస్తూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో సోను నిగమ్ ఆలపించిన మధురమైన పాట హైలైట్‌గా నిలిచింది.



## 20 నిమిషాల పాత్రకి 20కోట్లట..

### పదేళ్ల క్రితం హీరో పాత్రకి అదే పారితోషికం

సినిమా రంగం ఎవరిని ఎప్పుడు నెత్తికి ఎక్కించుకుంటుందో ఎవరిని నేలకేసి కొడుతుందో అంచనా వేయడం అంత సులభం కాదు. అందుకు నిదర్శనంగా మన తెలుగు హీరోను చెప్పొచ్చు. వయసులో ఉన్నప్పుడు ఉరకలేసే ఉత్సాహంతో ఫైట్లు, డ్యాన్సులూ వేసినా సమకాలికులైన హీరోలపై సాధించలేకపోయిన పైచేయిని..సక్సెస్‌నూ వృద్ధాప్యంలో సాధిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాడు బాలకృష్ణ. ఇటవలి కాలంలో సీనియర్ నటుల్లో బాలకృష్ణ అందుకుంటున్న విజయాలు మరెవ్వరికీ సాధ్యం కావడం లేదనేది వాస్తవం. నిజానికి యుక్తవయసులో ఉండగా కూడా బాలయ్య ఇంత సందడి చేయలేదని చెప్పొచ్చు. వయసులో ఉండగా చేయలేకపోయిన యాడ్స్‌లో కూడా ఆయన ఇప్పుడు సత్తా చాటుతుండడం దీనికో నిదర్శనం. ఈ నేపథ్యంలో తాజాగా సినీరంగంలో హల్‌చల్ చేస్తున్న ఒక వార్త మరోసారి బాలకృష్ణ సరికొత్త స్టామినాను చాటి చెబుతోంది. అదేమిటంటే జైలర్ 2 సినిమాలో అతిథి పాత్రలో బాలకృష్ణ కనిపించబోతున్నాడని, అందుకు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్నారని.. కేవలం 20 నిమిషాల నిడివి ఉండే పాత్ర కోసం బాలకృష్ణ ఏకంగా రూ.20కోట్లకు పైనే రెమ్యునరేషన్ ఇవ్వడానికి జైలర్2 నిర్మాతలు ఓకే అన్నారని తెలుస్తోంది. ఈ సమాచారం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది. ఒకప్పుడు అంటే దాదాపుగా ఒక పదేళ్ల క్రితం డిక్టేటర్ వంటి సినిమాల్లో నటించే సమయంలో బాలకృష్ణ మొత్తం సినిమాకి తీసుకున్న రెమ్యునరేషన్ కూడా దాదాపుగా అంతే ఉంటుందని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఒక సినిమా మొత్తం కనిపించే హీరోగా పదేళ్ల క్రితం తీసుకున్న పారితోషికాన్ని ఇప్పుడు కేవలం 20 నిమిషాల పాత్ర కోసం తీసుకుంటూ బాలకృష్ణ కొత్త రికార్డ్ సాధించారని చెప్పొచ్చు. మొదటి నుంచీ నిర్మాతలకు అందుబాటులో ఉండే హీరోగా బాలకృష్ణకు పేరుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా పారితోషికం రూపంలో నిర్మాతల నెత్తిన భారం మోపే వాడు కాదని అందుకే ఎన్ని ఫ్లాపులొచ్చినా బాలకృష్ణ చేతిలో సినిమాలు లేని పరిస్థితి ఎప్పుడూ లేదని అంటుంటారు. అంతెందుకు ఆయన రెమ్యునరేషన్ అమాంతం పెరిగిన ఈ పదేళ్లలో చూసుకున్నా... బాలకృష్ణ కెరీర్‌లో విజయాలకన్నా అపజయాలే ఎక్కువ.



## నెక్స్ట్ లెవల్‌లో అజిత్‌కుమార్ ఏకే 64

కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్‌కుమార్ కు సంబంధించి ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న కొత్త ప్రాజెక్టు ఏకే 64 తాజాగా ఈ మూవీపై ఓ ఆసక్తికర వార్త తెరపైకి వచ్చి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుందని తెలిసిందే. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించబోతున్న ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తాజా వార్తల ప్రకారం ఏకే 64 ఈ ఏడాది అక్టోబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026 వేసవిలో విడుదల కానుంది. కాగా ఈ సినిమాను అధిక్ రవిచంద్రన్ మరో లెవల్‌కు తీసుకెళ్లేలా తెరకెక్కించబోతున్నాడట. ఈ చిత్రంలో పాపులర్ అందాల భామలు పూజా హెగ్డే, నయనతారను ఫీ మేల్ లీడ్ రోల్ కోసం తీసుకునే విషయాన్ని మేకర్స్ పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ సర్కిల్ క్రేజీ టాక్. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై ఈ సారి అజిత్‌కుమార్ ఎలా కనిపించబోతున్నాడని సస్పెన్స్ నెలకొంది. గుడ్ బ్యాడ్ అగ్లీ, విదాముయార్చి సినిమాల తర్వాత అజిత్‌కుమార్ నుంచి రాబోతున్న ప్రాజెక్ట్ కావడంతో ఏకే 64పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## విడుదల తేదీ ప్రకటించిన రవితేజ 'మాస్ జాతర'

మాస్ మహారాజా రవితేజ ఇటీవల కాలంలో సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'ధమాకా' తర్వాత ఆయనకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు ఆశించిన విజయాన్ని సాధించలేకపోయాయి. ఈ నేపథ్యంలో, రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మనదే ఇదంతా' అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ సినిమాను వినాయక చవితి కానుకగా.. ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డులపై అల్లు అర్జున్ స్పందించారు. పుష్ప 2 చిత్రానికి ఉత్తమ నటుడిగా తనను ఎంపిక చేయడం గౌరవంగా ఉందన్నారు. ఈ గౌరవాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు సుకుమార్, నిర్మాతలతో పాటు పుష్ప టీమ్ మొత్తానికి ఈ ఘనత దక్కుతుందని చెప్పారు. ఈ అవార్డును తన అభిమానులకు అంకితం చేస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ కూడా గద్దర్ అవార్డులపై స్పందించారు. సినిమా వాళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. దేవర చిత్రానికి గాను ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా అవార్డు గెలుచుకున్న గణేష్‌తో పాటు విజేతలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, 2024 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను గురువారం ప్రకటించింది. మొత్తం 11 కేటగిరీల్లో వీటిని వెల్లడించారు. 2024కు సంబంధించి అన్ని కేటగిరీల్లోనూ అవార్డుల వివరాలను గురువారం జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో మూడు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. అందులో మొదటి చిత్రం కల్కి , రెండో చిత్రంగా పొట్టేల్, మూడో చిత్రంగా లక్కీ భాస్కర్ ఎంపికైంది. ఇక ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్(పుష్ప 2), ఉత్తమ నటిగా నివేధా థామస్ ( 35 చిన్న కథ కాదు) అవార్డుకు ఎంపికయ్యారు. జూన్ 14న ఈ అవార్డులను అందిస్తారు.



# పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు.

**మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం**

"ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం.

1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం




ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు సీఎం చంద్రబాబు.

సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని వెల్లడించారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని, విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని తెలిపారు సీఎం చంద్రబాబు.

అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చాను" అని చంద్రబాబు వివరించారు.

# వెన్నుపోటు దినంగా జూన్ 4..

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్‌సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే.. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలి రోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైఎస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు.

ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు




ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడు.

**రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం ర్యాలీలు**

చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటుదినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, సాకె శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కుంభా రవి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నాయకులు అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మూరి కనకారావు, చల్లా మధుసూధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పేరాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల పేర్లు మార్పు?

-మొదటిపేజీ తరువాయి



ఒక్కో జిల్లాలో సగటున 16-17 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండేవి. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తూర్పు కృష్ణాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో 7 సెగ్మెంట్లు, విజయవాడ పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండేవి. జిల్లాల ఏర్పాటులో తూర్పు కృష్ణాను కృష్ణా జిల్లాగా, విజయవాడను ఎన్టీఆర్ జిల్లాగా విభజించారు. జిల్లాలోని కైకలూరు, నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉండేవి. దీంతో ఆ రెండు నియోజక వర్గాలను ఏలూరు జిల్లాలో కలిపేశారు. దీంతో కొల్లేరు ప్రాంతానికి కృష్ణా జిల్లాతో ఉన్న బంధం తెగిపోయింది. నూజివీడును విజయవాడకు దూరం చేసేశారు. చివరకు విజయవాడ నగరం పక్కనే ఉండే గన్నవరం విమానాశ్రయం కూడా కృష్ణా జిల్లాలో కలిసిపోయింది. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఉన్న విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజక వర్గాలతో పాటు మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాలతో ఎన్టీఆర్ జిల్లాగా కొత్త జిల్లాను వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. విజయవాడ నగరానికి ఉన్న ఘనకీర్తిని మసకబార్చేలా వ్యవహరించారు. చారిత్రకంగా నదీతీరాల్లో విలసిల్లిన నగరాల్లో విజయవాడ ఒకటి. అందుబాటులో ఉన్న శాసనాల్లో శాతవాహనుల కాలం నుంచి విజయవాడ ప్రస్తావన చరిత్రలో ఉంది. కృష్ణానదికి ఉత్తరం వైపున ఉన్న విజయవాడ నగరం ప్రస్తావన అనే శాసనాల్లో వెలుగు చూసింది. చరిత్రలో కృష్ణానదీ తీరంలో విలసిల్లిన విజయవాడ నగరం ఘనమైన వారసత్వాన్ని లేకుండా చేశారు. రాజకీయంగా ప్రత్యర్థుల్ని ఇరకాటంలో పెట్టడానికే ఎన్టీఆర్ పేరును జిల్లాకు పెట్టేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో విజయవాడ ప్రస్తావన శాతవాహనుల కాలం నుంచి శాసనాల్లో కనిపిస్తుంది. అయా కాలాలను బట్టి రకరకాల పేర్లతో విజయవాడ నగరాన్ని శాసనాల్లో ప్రస్తావించారు. అందుబాటులో ఉన్న చరిత్ర ఆధారాలతో మధ్యాంధ్ర యుగంలో ప్రముఖ శైవమత క్షేత్రాల్లో ఒకటిగా విజయవాడ నగరం ప్రసిద్ధి పొందింది. బెజవాడ పేరును ప్రస్తావిస్తూ ఆయా కాలాల్లో పాలకులు, మాండలీకులు నుంచి సామాన్యుల వరకు వేయించిన శాసనాల్లో విజయవాడ పేరును పలు రకాలుగా పేర్కొన్నారు. ఇలా బెజవాడచారిత్రకంగా ఇన్ని విధాలుగా వ్యవహరించబడి, చివరికి విజయవాడగా ప్రసిద్ధిపొందింది. ఇవి కాకుండా అమ్మవారిని కొలువైన బెజవాడను బీజవాటిక, బీజపురి, బెజ్జంవాడ, చోళరాజేంద్రపురం, అర్జునపురి, ఆంగ్లేయుల పాలనలో బ్లేజ్‌వాడగా కూడా పేర్కొన్నారు. బెజవాడ ఎండల్ని తాళలేక ఆంగ్లేయులు బ్లేజ్‌వాడగా పేర్కొన్నప్పటికీ బెజవాడ నామానికి దానికి సంబంధం లేదు. జిల్లాల విభజన సమయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించిన సమయంలో విజయవాడ జిల్లాగా ప్రకటించాలని స్థానికులు, విద్యావంతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అప్పట్లో దానిని వైసీపీ ఖాతరు చేయలేదు. రాజకీయ కారణాలతో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరు తారక రామారావు పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పటికే వైసీపీ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తొలగించుకునే క్రమంలో ఎన్టీఆర్ పేరుతో జిల్లా పేరును ప్రకటించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎన్టీఆర్ జన్మించిన కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాల్సి ఉన్నా అప్పట్లో జగన్ ప్రభుత్వం అలా చేయలేదు. ఏపీలో టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. మాజీ సీఎం వైఎస్ మరణం తర్వాత కడప జిల్లా పేరుకు ముందు వైఎస్సార్ పేరును చేర్చారు. జిల్లాల పునర్విభజన సమయంలో వైఎస్సార్ కడప కాస్త వైఎస్సార్ జిల్లాగా మారింది. విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో ఏర్పాటైన జిల్లాకు మాత్రం ఎన్టీఆర్ పేరును పెట్టారు. మిగిలిన చోట్ల పార్లమెంటు నియోజక వర్గ కేంద్రాలతోనే జిల్లాలు ఏర్పాటు చేశారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమైనా నాటి ప్రభుత్వం ఖాతరు చేయలేదు. కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభించడానికి ఒక్క రోజు ముందే వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడపగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్టీఆర్ జిల్లా పేరు విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకప్పుడు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న విజయవాడ విమానాశ్రయాన్ని కూడా పక్క జిల్లాలోకి వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వంలో జిల్లా సరిహద్దులు, పేరు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వచ్చినా పరిష్కృతం కాలేదు. జిల్లా పేర్లు మార్పు వెనుక ప్రభుత్వానికి దురుద్దేశాలు లేకుంటే, సెంటిమెంట్ ప్రకారం పాత జిల్లా పేర్లు కొనసాగించాలని కోరిక ఉంటే, విజయవాడ నగరానికి ఔఖీ జిల్లాగా కాకుండా, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా పేరు మార్చాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. వైఎస్సార్ జిల్లా వైఎస్సార్ కడప జిల్లాగా మార్చినప్పుడు .. ఎన్టీఆర్ జిల్లాను ఔఖీ విజయవాడ జిల్లాగా మారిస్తే తప్పేంటని షర్మిల ప్రశ్నించారు.

## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు..



**విజయవాడ:** ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

అల్లూరి సీతారామరాజు జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, పీవిటిజీ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన పీఎంజాన్‌మాన్ పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## ఆలయ భూముల హస్తగతానికి కూటమి సర్కార్ కుట్ర: మల్లాది విష్ణు




**తాడేపల్లి:** రాష్ట్రంలో దేవాదాయశాఖ భూములను తమ బినామీల పరం చేసేందుకు కూటమి సర్కార్ కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ లీజుల ముసుగులో తమకు కావాల్సిన వారికి కారుచౌకగా దేవాలయ భూములను అడ్డతోవలో ధారాదత్తం చేసేందుకే ప్రభుత్వం ఆగమేఘాల మీద జీవో 139ని జారీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ భూముల లీజులకు సంబంధించి న్యాయస్థానాలు నిర్దేశించిన మార్గదర్శకాలను కూడా ఉల్లంఘిస్తూ కూటమి సర్కార్ తీసుకున్న నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.. కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని తనకు నచ్చిన వారికి కారు చౌకగా దేవుడి భూములు కట్టబెట్టేందుకు సిద్దమైంది. దాతలు స్వామివారి నైవేద్యం కోసం ఆలయాలకు విరాళంగా ఇచ్చిన భూములను క్యాబినెట్ ఆమోదం లేకుండా, వేలం నిర్వహించకుండా కావాల్సిన వారికి నేరుగా పందేరం చేసేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సేవా సంస్థల ముసుగులో నచ్చిన వారికి, తోచిన ధరకు ఏకంగా 33 ఏళ్ల పాటు లీజుకు అప్పగించేందుకు ఈ నెల 2న ప్రభుత్వం జీవో నంబర్ 139 విడుదల చేసింది. అంతేకాకుండా ప్రస్తుత లీజు దారులకు మరో 33 ఏళ్లు లీజు పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయం న్యాయస్థానాల ఆదేశాలను లెక్కచేయకపోవడమే. దేవాదాయ శాఖ భూములను లీజుకు ఇవ్వాలంటే టెండర్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించి ఎవరు ఎక్కువకు కోట్ చేస్తే వారికివ్వాలి. వ్యవసాయేతర భూములను 33 ఏళ్లకు మించి లీజుకు ఇవ్వకూడదని కోర్టులు గతంలోనే స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేవాదాయ శాఖ భూములను తన వారికి అప్పనంగా కట్టబెట్టేందుకు న్యాయస్థానాల ఆదేశాలను సైతం ఉల్లంఘిస్తున్నారు.

**ధార్మిక సంఘాలను సంప్రదించలేదు**

రాష్ట్రంలో దేవాలయాలకు మొత్తం 4.67 లక్షల ఎకరాల భూములుంటే అందులో 87 వేల ఎకరాలు ఇప్పటికే కబ్జా కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఖరీదైన 4,244 ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. రూ. 5 లక్షల విలువ దాటిన పనులను నామినేషన్ పద్దతిన ఇవ్వకుండా గత వైయస్సార్సీపీ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటే కూటమి ప్రభుత్వం దానికి తూట్లు పొడుస్తోంది. దేవుడి భూములు లీజుకు ఇవ్వాలంటే వేలం పాట నిర్వహించాల్సి ఉంటుంది. కానీ వేలం లేకుండా రూ. వేల కోట్ల విలువైన భూములను అప్పగించడానికి చట్ట సవరణ చేయడం దుర్మార్గం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా ఆలయాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. హిందూ సమాజం, ధార్మిక సంఘాలను కనీసం సంప్రదించాలన్న స్పృహ కూడా ఈ ప్రభుత్వానికి లేకుండా చట్టసవరణ చేసేందుకు జీవో ఇస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఈ కుట్రను వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మఠాలు, సత్రాల పేరిట ఉన్న విలువైన భూములను సేవా సంస్థల ముసుగులో ఎలాంటి వేలం లేకుండా ఇచ్చేందుకు జారీ చేసిన జీవో 139ని తక్షణం రద్దు చేయాలి. హిందూ సమాజానికి బ్రాండ్ అంబాసిడర్లంటే దేవాలయాల ఆస్తులను దోచుకోవడమేనా? ఒకవైపు ఆలయాల్లో వరుస అపచారాలు జరుగుతుంటే పట్టించుకోకపోగా మరో వైపు ఆలయాల ఆస్తులనే కాజేసే కుట్రలు చేస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.